# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

ప్రకాశం
మార్కాపురం
బాపట్ల

గురువారం 1 జనవరి 2026 | పేజీలు 8






## ప్రజల ఆకాంక్షల మేరకే
# కూటమి పాలన

- కలెక్టర్ కార్యాలయ ప్రారంభోత్సవంలో మంత్రి డాక్టర్ స్వామి, దామచర్ల సత్య, ఎమ్మెల్యే కందుల, ఎమ్మెల్యేలు
- ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా పి.రాజాబాబు, ఇన్‌ఛార్జి ఎస్పీగా వి.హర్షవర్ధన్‌రాజు బాధ్యతల స్వీకరణ
- అనంతరం ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరించిన కలెక్టర్

8 లో...

# స్నేహశీలి.. ప్రగతి సిరి



సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేత ఆయన.. వ్యూహ, ప్రతి వ్యూహాల్లో దిట్ట.. ఓటమెరగని నాయకుడు.. ఆర్థిక, అర్థబలం ఆయనకు కొండంత అండ... సౌమ్యుడిగా.. విలక్షణమైన వ్యక్తిత్వం ఆయన సొంతం... అయిదు సార్లు ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ కొట్టి.. ఇప్పుడు రాష్ట్ర మంత్రిగా తనకు తానే సాటి అని నిరూపించుకున్న జనహృదయాకరుడు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్. ఎమ్మెల్యేగా ఒక వైపు అద్దంకి నియోజకవర్గ అభివృద్ధితో పాటు, రాష్ట్ర మంత్రిగా మరోవైపు విద్యుత్ రంగాన్ని బలోపేతం చేస్తూ దూసుకుపోతున్నారు. దృఢ సంకల్పం, పట్టుదల ఉంటే తనను నమ్ముకున్న ప్రజల కళ్లలో ఆనందం చూడవచ్చనే నమ్మకంతో తన ప్రయాణాన్ని సాగిస్తున్నారు. ప్రజల చెంతకే సంక్షేమ పథకాలను తీసుకుపోతూ అందరితో శభాష్ అనిపించుకుంటున్నారు. అద్దంకి నియోజకవర్గ కార్యకర్తలను, ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ప్రజాసేవలో తరిస్తున్నారు.

మిగతా 5లో



- నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- ఇచ్చిన హామీల అమలుకు నిరంతర కృషి
- ప్రగతిపథంలో దూసుకుపోతున్న అద్దంకి
- సీఎం సహకారంతో పరుగులు పెట్టిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్
















## 'సూర్య' క్యాలెండర్ ఆవిష్కరించిన కనకాల

కొల్లూరు, మేజర్‌న్యూస్: నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ను తమ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగుయువత మధుసూదన్ ప్రసాద్ మాట్లాడుతూ సూర్య దినపత్రిక ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకొస్తు విశ్వసనీ యతను సంపాదించుకు న్నదని అన్నారు ప్రజలకు ఉపయోగ పడే వార్తలతో పాటు సమాజాభివృద్ధికి తోడ్పడే సమా చారాన్ని అందిస్తు పాఠకుల మన్ననలు పొందుతున్న పత్రిక సూర్య పత్రిక అన్నారు. ఈ కార్యక్రమంలో నేటి దిన పత్రిక సూర్య మండల రిపోర్టర్ ఆలూరి రవి,టిడిపి సీనియర్ నాయకులు,గుమ్మడి శివ,కాసరనేని మోహన్,మెరకనపల్లి ప్రభాకరావు,కనకాల బాబు,అలపర్తి బాబు, కుంపటి.దాసు,తదితరులు పాల్గొన్నారు.




## 2026 థీమ్ అదరహో

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు మండలం ఇడుపులపాడు విద్యా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 2026వ సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఐక్యరాజ్యసమితి 2026వ సంవత్సరపు థీమ్ ను విద్యార్థులు ప్రదర్శించారు. 2026 సంవత్సరము ను సుస్థిర అభివృద్ధి కోసం స్వచ్ఛంద సేవకుల అంతర్జాతీయ సంవత్సరం విద్యార్థులు చిహ్న రూపంలో ప్రదర్శించారు. ఐక్యరాజ్యసమితి 2026వ సంవత్సరంలో సుస్థిర అభివృద్ధి కోసం స్వచ్ఛ సేవకుల అంతర్జాతీయ సంవత్సరం గా ప్రకటించినది. స్వచ్ఛంద సేవలు విద్య, ఆరోగ్యం, విపత్తు సహాయం వంటి రంగాల్లో కీలక పాత్ర పోషించాలని దీనివలన ప్రజల ఐక్యత, సామాజిక బాధ్యత పెరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిడపర్తి పేరిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పర్వతినేని పావని, భవనం శివలీల, పెంట్యాల పావని, బండారు అనిల్ కుమార్, పెంద్యాల రాధిక, వసంత రఘుబాబు, సిహెచ్ శ్రీవిద్య లక్ష్మి, అంబటి రఘుబాబు,నాగార్జున బాబు అంబటి అపర్ణవిద్యార్థులు పాల్గొన్నారు.




## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన తహసీల్దార్

కారంచేడు, మేజర్‌న్యూస్: సూర్య నేటి దినపత్రిక నూత న సంవత్సర క్యాలెండర్ ను బుధవారం తహశీల్దార్ నాగ రాజు ఆవిష్కరించారు. ప్రతి అక్షరం ప్రజల కోసం వార్తల వెనక వాస్తవాన్ని సమగ్రమైన కథనాలతో సూర్య నేటి దినపత్రిక అందిస్తుందని భవిష్యత్తులో పత్రిక ఉన్నత స్థానం పొందాలని తహశీల్దార్ నాగరాజు అన్నారు. కారంచేడు మండల ప్రజల ందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డిటి అనిత, ఆర్ ఐ జగదీష్ ,రెవెన్యూ సిబ్బంది వీఆర్వోలు ,వీఆర్ఏలు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు: టిడిపి మండల అధ్యక్షుడు సుబ్బారావు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కూటమి పార్టీ కుటుంబ సభ్యులకు, నాయకులకు, కార్యకర్తలకు, మండల ప్రజలకు బుధవారం మండల టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారో గ్యాలతో సుఖ సంతోషాలతో ప్రతి పని విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.

# పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బిఎన్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్నమిట్ట పరిధిలోని ఒంగోలు నగరపాలక సంస్థ 39వ డివిజన్ మద్రిచెట్టు కాలనీలో బుధవారం సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్ లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్ కె.వెంకటేశ్వర్లు, రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమైక్య చైర్మన్ మండల జయంతి బాబు, బాపట్ల పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, రాష్ట్ర టిడిపి మహిళా నేత ఆరికట్ల సుమతి, సంతనూతలపాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, 39వ డివిజన్ టిడిపి అధ్యక్షులు కొల్లా మహేష్, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు కె.గోపీకృష్ణ, మండల టిడిపి మహిళా విభాగం అధ్యక్షురాలు ఎన్.మాధవి లత, నియోజకవర్గ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు సందిగం కోటయ్య, టిడిపి నాయకులు కొంకా చిన్నారావు, ఎం.రామకృష్ణా రెడ్డి, బొడ్డపాటి చంద్రశేఖర్, షేక్ నన్నేసా, రాంబాబు, మణి, నాని, ఎన్.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పింఛన్లు పంపిణీలో ఎరిక్షన్‌బాబు



మారుమూల ప్రాంత త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు పింఛన్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం మారుమూల ప్రాంతాల్లోని పింఛన్ల లబ్ధిదారులకు యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు చేపట్టారు. మండలంలోని ఉమ్మడివరం గ్రామ పంచాయతీ శివారు గ్రామమైన గుట్లపల్లి గ్రామంలో ఉదయాన్నే ఎరిక్షన్ బాబు మండల పరిషత్ అధికార యంత్రాంగాన్ని మండల పార్టీ నాయకులను, సచివాలయ సిబ్బందితో ఎరిక్షన్ బాబు ఇంటింటికి స్వయంగా వెళ్లి పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్, టిడిపి కన్వీనర్ మేకల వలరాజు యాదవ్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు మోటకట్ల శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ నాయకులు దేవినేని చలమయ్య, మండల సొసైటీ ప్రెసిడెంట్ గుత్త వెంకట నారాయణ, మండల పార్టీ సీనియర్ నాయకులు ఆళ్ల నాసర్ రెడ్డి, మల్లెల అల్లూరు రెడ్డి, మండలంలోని సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ సిబ్బంది, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## పెన్షన్ పంపిణీ చేసిన ఎంపి తెన్నేటి

బాపట్ల, మేజర్‌న్యూస్: స్టువర్టుపురం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్. బుధవారం పెన్షన్ కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్న విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు స్థానిక నాయకులు పార్టీల కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముందస్తు నూతన సంవత్సర వేడుకలు



దర్శి, మేజర్‌న్యూస్: ముస్లిం పెద్దల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి డా.గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువ నాయకులు డా.కడియాల లలిత్ సాగర్ నిర్వహించారు. లక్ష్మి దంపతులు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా డా.గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని గెలుచుకుందని పారదర్శక పాలనలో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని ఆమె అన్నారు. నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని డా.లక్ష్మి దంపతులు ఆకాంక్షించారు. అనంతరం డా.లక్ష్మి దంపతులను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పఠాన్ సుభాని, షేక్ బాజి, షేక్ బాషా, బాబావలి, పఠాన్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ నిషేధంపై షాపుల యాజమాన్యులకు నోటీసులు

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం ఆదిపూడి గ్రామంలో బుధవారం పంచాయతీ కార్యదర్శి ఎల్ కె కృష్ణ ఆధ్వర్యంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై షాపుల యాజమాన్యులకు నోటీసులను అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధించాలని ప్రభుత్వ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని షాపుల యాజమాన్యులు ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని తెలిపారు అనంతరం షాపుల యాజమాన్యులకు నోటీసులను అందించారు కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పోతిరెడ్డి



పామూరు, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కనిగిరి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి, నియోజకవర్గ ప్రజలందరికి హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలను టిడిపి కనిగిరి నియోజకవర్గ యువ నాయకుడు పోతిరెడ్డి తిరుపతిరెడ్డి తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే డా.ఉగ్ర నరసింహారెడ్డి సమర్థ నాయకత్వంలో కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి బాటలో దూసుకుపోతుందని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు కావాలని నూతన సంవత్సరంలో ఆకాంక్షిస్తున్నానన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ప్రతి కుటుంబానికి శాంతి సౌభాగ్యాలు కలగాలని కోరుకుంటున్నానని తెలిపారు.

## ఉగ్ర నాయకత్వంలో ప్రజాసేవే లక్ష్యం



పామూరు, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా టిడిపి బిసి సెల్ మండల అధ్యక్షులు మల్లెబోయిన బాల బ్రహ్మయ్య యాదవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కనిగిరి ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి, టిడిపి మండల నాయకులు, కార్యకర్తలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. డా.ఉగ్ర నాయకత్వంలో కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోందని, ప్రజా సేవే లక్ష్యంగా టిడిపి నిరంతరం పనిచేస్తోందని మల్లెబోయిన బాల బ్రహ్మయ్య యాదవ్ పేర్కొన్నారు. కొత్త సంవత్సరంలో పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేసి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కార్యకర్తల కృషి మరింత అవసరమని ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని టిడిపి బిసి సెల్ మండల అధ్యక్షులు మల్లెబోయిన బాల బ్రహ్మయ్య యాదవ్ తెలిపారు.

# ప్రమాద భీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ప్రమాద భీమా రూ.100/- లతో సభ్యత్వ నమోదు చేసుకుని ప్రమాదవశాత్తు బాపట్ల నియోజకవర్గం బాపట్ల మండలం గుడిపూడి గ్రామానికి చెందిన యంపరాల ఆంజనేయులు మరణించగా వారికి తెలుగుదేశం పార్టీ రూ.5 లక్షలు ప్రమాద భీమా పత్రం యంపరాల ఆంజనేయులు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం, బలగం పసుపు సైన్యం సంక్షేమం కోసం వందల కోట్లు వెచ్చించిన తెలుగుదేశం పార్టీ వంద రూపా యలతో టిడిపి సభ్యత్వం తీసుకుంటే ఐదు లక్షల ప్రమాద భీమా సౌకర్యం కల్పించిందని అన్నారు. కార్యకర్తలు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం చూసే ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమం - సంతోషం

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతీ ఇంటికి సంక్షేమం - సంతోషం అందుతుందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం గిద్దలూరు పట్టణం, రాచర్ల రోడ్డులోని పూలబజారులో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణి చేశారు. వృద్దులకు, దివ్యాంగులకు, పెన్షన్ నగదును అందచేసి కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని వివరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన కూటమి ప్రభుత్వం ప్రతి నెలా 1వ తేదీన పింఛన్లను ఇంటింటికి అందజేస్తోందని, అభివృద్ధి - సంక్షేమం రెండు కళ్ళ లాగా ముందుకు తీసుకెళ్తున్నామని దేశ శ్రేయస్సుకు పాటు పడే ప్రధాని నరేంద్ర మోడీ, విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పట్టుదల కలిగిన నాయకుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలయికతో రాష్ట్రంలో ప్రజా పాలన సూపర్ హిట్ అయ్యిందన్నారు. మొత్తం జనాభాలో 13% మందికి పింఛన్లు అందించటం కూటమి ప్రభుత్వం యొక్క ఘనత అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ. 33,000 కోట్లకు పైగా పింఛన్లకు నిధులు మంజూరు చేస్తోందన్నారు. అదే విధంగా గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలో 3300 మందికి రూ. కోటి 48 లక్షల 98 వేల రూపాయలు అందచేస్తున్నామన్నారు.. అదే విధంగా జీఎస్టీ 2.0 విధానంతో పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో ఆర్ధిక భారం తగ్గుతుందన్నారు. గత వైసీపీ పాలకులు ట్రూ ఆఫ్ చార్జీల పేరిట పేద ప్రజల పై విద్యుత్ చార్జీలు అదనంగా మోపితే, నేడు కూటమి ప్రభుత్వం ట్రూ డౌన్ ద్వారా విద్యుత్ చార్జీలను తగ్గించిందన్నారు.. ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం, సంక్షేమాన్ని అందించే పాలన ఒక్క కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మున్సిపల్ కమిషనర్ ఈవి రమణ బాబు, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, స్థానిక తెలుగుదేశం నాయకులు పాలుగుళ్ల చిన్న శ్రీనివాసరెడ్డి, బద్రి బాషా, అబ్బు ఓబయ్య, ఓబిలిబోయిన వెంకటయ్య, బొజ్జా రంగనాథ్, ఉలాపు బాల చెన్నయ్య, గులాం గోవింద్, సాగనబోయిన శ్రీనివాసులు, పట్టణ కౌన్సిలర్లు బూనబోయిన చంద్రశేఖర్, లోక్కు రమేష్, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ పెద్ద మస్తాన్, గోపారపు గోపాల్ రెడ్డి, మరియు పట్టణ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
## జీవిఆర్ ట్రావెల్స్ అధినేత ఘుడియం వెంకట్రామిరెడ్డి




ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలను జీ.వి.ఆర్ ట్రావెల్స్ అధినేత, వైసిపి నేత, వైవి సుబ్బారెడ్డి ఆత్మీయులు ఘుడియం వెంకట్రామిరెడ్డి తెలియజేశారు. 2026 నూతన సంవత్సరంలో ప్రజలకు మంచి జరగాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. జీవిఆర్ ట్రావెల్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందామని, భవిష్యత్తులో కూడా మా సేవలను రెట్టింపు చేస్తూ ప్రజలకు మరింత చేరువ అవుతామని ఆశా భావం వ్యక్తం చేశారు. న్యూ ఇయర్‌లో అందరి జీవితాల్లో ఆర్ధిక వెలుగులు నింపాలని, మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళలకు అదే విధంగా వైవి సుబ్బారెడ్డికి, వారి అభిమానులకు ఘుడియం వెంకట్రామిరెడ్డి మరో సారి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలను ఘుడియం వెంకట్రామిరెడ్డి తెలియజేశారు.

## ఎంపిడిఓగా సత్యం సేవలు మరువలేనివి



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల ఎంపిడిఓగా సానికొమ్ము సత్యం నిర్వహించిన సేవలు మరువలేనివని ఎంపిడిఓ పదవీ విరమణ సందర్భంగా బుధవారం మండల పరిషత్ కార్యాలయం మందిరంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో ముఖ్యఅతిధిగా ఎంపిపి కామూరి అమూల్య తెలిపారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథులుగా గిద్దలూరు, రాచర్ల, అర్ధవీడు ఎంపిడిఓలు మాట్లాడుతూ నియోజకవర్గంలో 3 నెలలు మాత్రమే ఎంపిడిఓగా పనిచేసినప్పటికి మండలంలోని సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతు, అష్టైశ్వర్యాలతో ఉండేలా ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరారు.కార్యక్రమంలో ఎంపిటిసి శ్రీనివాసరెడ్డి, ఎంపిడిఓ కుటుంబ సభ్యులు, డిప్యూటీ ఎంపిడిఓలు ప్రసాద్, బ్రహ్మయ్య వర్మ, ఎంఈఓలు వెంకటేశ్వర్లు, వెంకట రత్నం, పంచాయతీ రాజ్ ఏఈ వీరయ్య, ఎపివో మహాలక్ష్మి, ఏపియం సాగర్, ఐసిడియస్ సూపర్‌వైజర్ వసంత, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామి సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



పామూరు, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా ఎఎంసి మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సౌభాగ్యాలను అందించాలని ఆయన ఆకాంక్షించారు. గత సంవత్సరం ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు ఈ సంవత్సరంతో ముగిసి ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు నెలకొనాలని తెలిపారు. వ్యవసాయం, వ్యాపారం, ఉపాధి రంగాల్లో నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించాలని దారపనేని చంద్రశేఖర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పువ్వాడి



పామూరు, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం మండల ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని నూతన సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని తెలుగుదేశం పార్టీ పామూరు మండల మాజీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు. ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని సంపద, సమృద్ధి కలగాలని నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియచేశారు.

## పింఛన్లు పంపిణీ చేసిన గ్రామపార్టీ అధ్యక్షుడు ఆదాం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మండలంలోని కరేడు పంచాయతీ టెంకాయచెట్లపాలెం గ్రామంలో కరేడు పంచాయతీ టిడిపి అధ్యక్షుడు నేలటూరి ఆదాం బుధవారం వృద్దాప్య పింఛన్లు పంపిణీ చేశారు.

## 'సూర్య' పత్రిక బడుగు బలహీన వర్గాల గొంతుక



టంగుటూరు, మేజర్‌న్యూస్: సూర్య పత్రిక బడుగు, బలహీన వర్గాల గొంతుక అని శ్రీచైతన్య హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎన్.వెంకాయమ్మ పేర్కొన్నారు. శ్రీచైతన్య పబ్లిక్ హైస్కూల్లో బుధవారం సాయంత్రం సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను వెంకాయమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూర్య దినపత్రిక స్థాపించినప్పటి నుండి దినదినాభివృద్ధి చెందుతూ సమాజంలోని బడుగు బలహీన వర్గాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకరావడంలో ముందు వరసలో ఉంటుందని తెలిపారు. సూర్య వ్యవస్థాపకులు నూకారపు సూర్య ప్రకాష్ రావుకు, జిల్లా బ్రాంచ్ మేనేజర్ గొట్టిపాటి నాగేశ్వరరావుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు సూర్య రిపోర్టర్ కెసి కోటేశ్వర రావు, శ్రీచైతన్య హైస్కూల్ వ్యవస్థాపక సభ్యులు పత్తిపాటి బ్రహ్మానందం, శ్రీచైతన్య స్కూల్ డైరెక్టర్ రాజసింహ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపిడిఓ బ్రహ్మయ్య సేవలు భేష్



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఏర్పాటు చేయబడి ఈవోఆర్డీగా, ఇన్‌చార్జి ఎంపిడిఓగా పనిచేసి పదోన్నతిపై కంభంకు బదిలీపై వెళ్లిన డిప్యూటీ ఎంపిడిఓ డి.బ్రహ్మయ్య సేవలు భేష్ అని బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఎంపిపి అమూల్య తెలియచేశారు. ఈ సందర్భంగా వక్తలు పాల్గొని మాట్లాడుతూ బ్రహ్మయ్య 2014లో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన అనుభవం, తిరిగి కొమరోలుకు గ్రేడ్ వన్ కార్యదర్శిగా ఏర్పాటు చేయబడి అదనపు విధులు నిర్వహిస్తూ చాతుర్యంగా మండలంలోని పంచాయతీ కార్యదర్శులు బెటాలియన్ మొత్తానికి తానే నాయకుడుగా ముందుండి నడిపించి మండల కేంద్రంలో అన్ని రకాల శాఖల అధజకారులకు తలలో నాలుకలా ఉంటూ ప్రతి పనికి తానే ముందుండి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించేవాడని ఎంపిడిఓ సత్యం, ఎంపిపి అమ్మూలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓలు జెసిహెచ్ చెన్నారావు, ప్రసాద్, రాచర్ల, గిద్దలూరు, అర్ధవీడు ఎంపిడిఓలు, డిప్యూటీ ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఈ సొసైటీ ఘనంగా లవ్ ఫీస్ట్ వేడుకలు




ఒంగోలు, మేజర్‌న్యూస్: సిఈ సొసైటీ కబాడీపాలెం ఆధ్వర్యంలో ఒంగోలు కబాడీపాలెం కమ్యూనిటీ హాల్ నందు లవ్ ఫీస్ట్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందతరేగా జరిగిన సభలో పారిశ్రామికవేత్త మండవ మురళీక ృష? మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ రోజు నుంచి ఈ సంవత్సరం చివరి రోజు అందరూ ఒకచోట చేరి లవ్ ఫీస్ట్ (ప్రేమ విందు) వేడుకలు జరుపుకోవడం అభినందనీయమని తెలిపారు. ఉపాస్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చవల ప్రకాష్ మాట్లాడుతూ క్రిస్మస్ ముగింపులో లవ్ ఫీస్ట్ (ప్రేమ విందు) అందరూ ఒకచోట చేరి జరుపుకోవడం ఐక్యతకు మానవ సంబంధాలకు దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఏజె సొల్యూషన్ ప్రియా మేడం చలికాలంలో ఇబ్బంది పడుతున్న పేదలకు అతిథులచే దుప్పట్లు పంపిణీ చేయించారు, అనంతరం ముందస్తు 'నూతన సంవత్సర వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అందరూ ప్రేమ విందు స్వీకరించారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు, బీసీ సమైక్య సమితి రాష్ట్ర అధ్యక్షులు సినీ నటులు దన్నారపు మస్తాన్రావు, చైతన్య స్వర భారతి అధ్యక్షులు నూకతోటి శరత్ బాబు, చిక్కాల కిరణ్ కుమార్‌తో పాటు సిఈ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# సంక్షేమాలకు వందల కోట్ల నిధులు: ఎమ్మెల్యే మాలకొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: గత వైసీపీ ప్రభుత్వంలో జగన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేశారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపరిపాలన అందిస్తూ రాష్ట్ర అభివృద్ధిని లక్ష్యంగా కృషి చేస్తున్నారని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. చీరాల టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా చీరాల నియోజకవర్గం వ్యాప్తంగా అభివ ృద్ధి పనుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి సుమారు రూ.150 కోట్ల నిధులు మంజూరు చేశాయని తెలిపారు. ఈ నిధులతో రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక వసతుల పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. అలాగే సంక్షేమ పథకాల ద్వారా ఒక్క చీరాల నియోజకవర్గ ప్రజలకు సుమారు రూ.500 కోట్ల వరకు లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే కొండయ్య వెల్లడించారు. పేదలు, మధ్యతరగతి వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా మెప్మా, వెలుగు పథకాల ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలకు పెద్ద ఎత్తున రుణాలు మంజూరు చేస్తూ, అనేక కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతున్నామని తెలిపారు. ఈ రుణాలతో మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని అన్నారు. గత పాలనలో అభివృద్ధి, సంక్షేమం పూర్తిగా విస్మరించబడిందని విమర్శించిన ఎమ్మెల్యే, ప్రస్తుతం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. చీరాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలిపేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యులు కొమ్మనబోయిన రజిని, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- మంత్రి అనగాని సత్యప్రసాద్**



రేపల్లె, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం సందరరేగా రాష్ట్ర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు. 2026లో రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా ఉండాలని, ప్రతి ఇంటా సుఖ శాంతులు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. ఈ 2026వ సంవత్సరం ప్రతి ఒక్కరి ఇంట్లో ఆనందం నింపాలని మంత్రి అనగాని అన్నారు.

## ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు: ఎమ్మెల్యే ఏలూరి



మార్టూరు, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026లో కూటమి ప్రభుత్వం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పర్చూరు నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధి, రహదారుల నిర్మాణం, విద్యా వైద్య రంగాల బలోపేతానికి ప్రభుత్వం విశేష ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. నూతన సంవత్సరం ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆరోగ్యం, సంతోషం నింపాలని ఆకాంక్షిస్తూ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆంధ్ర కబడ్డీ జట్టుకు చిన్నగంజాం క్రీడాకారులు ఎంపిక

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: గుజరాత్ లోని వడోదర లో నిర్వహించే 72వ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు చిన్నగంజాం గ్రామానికి చెందిన నలుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. రాష్ట్ర జట్టులో కుంచాల శ్రీకాంత్ రెడ్డి, గాలి లక్ష్మణ్ రెడ్డి, కోట హరి ప్రసాద్ రెడ్డి, పి బ్రహ్మ రెడ్డి లు ఎంపికయ్యారు. ఎంపికైన వీరిని జనవరి 15 వ తేదీ నుంచి విజయవాడలో నిర్వహించే శిక్షణా శిబిరంలో శిక్షణ పొందుతారని జట్టు కెప్టెన్ హరి ప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలు తెలిపారు.

# సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో సుపరిపాలన: ఎమ్మెల్యే



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ని కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా సూపర్ పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే నక్క ఆనందబాబు పేర్కొన్నారు. బుధవారం వేమూరులో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూలిపోయి దివాలా తీసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు అందించేందుకు రూ 50 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. అదేవిధంగా తల్లికి వందనం పథకం కింద 67.5 లక్షల మందికి రూ 10 వేల 90 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నాలుగు లక్షల మంది రైతులకు రెండు విడతలుగా రూ 6310 కోట్ల ను వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. దీపం పథకం ద్వారా మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు సిలిండర్లు ఇచ్చేందుకు ఇప్పటివరకు రెండు కోట్ల సిలిండర్లు పంపిణీ చేసి రూ 2684 కోట్లు ఖర్చు పెట్టామని వివరించారు. అదేవిధంగా మత్స్యకార భరోసా,నేతన్న నేస్తం, ఆటోవాలాలకు నిధులు అందించామని,గీత కార్మికులకు, మైనార్టీ సంక్షేమం ద్వారా పాస్టర్లకు, ఇమామ్లకు పేరుకుపోయిన బకాయిలు చెల్లించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 204 అన్న క్యాంటీన్లో నడుస్తున్నాయని మరో 70 అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో యువనేత లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని ఆనందబాబు తెలియజేశారు. సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణకుమారి,టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,గాజుల వెంకటసుబ్బయ్య,అమ్మిశెట్టి కిషోర్, మైనేని మురళీకృష్ణ ఉక్కుర్తి నాగయ్య, దాది లక్ష్మణరావు,యడ్లజయశీలరావు, డొక్కు శ్రీనివాసరావులు తదితరులు పాల్గొన్నారు.

## చీరాల నియోజకవర్గానికి రూ.11 కోట్లు మంజూరు



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గంలో గ్రామ అభివృద్ధి లక్ష్యంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (NREGS) కింద రూ.11 కోట్ల నిధులను మంజూరు చేయించినట్లు చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య తెలిపారు. ప్రజలకు మౌలిక వసతులు మరింత మెరుగుపరచాలనే సంకల్పంతో ఈ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని ఆయన పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గంలో అభివ ృద్ధి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో చీరాల మండలం ఈపురుపాలెం, వాడరేవు గ్రామాలు, అలాగే వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం గ్రామాలలో NREGS పథకం కింద రూ.2.70 కోట్ల వ్యయంతో నూతన రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య గారు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- మంత్రి గొట్టిపాటి రవికుమార్.**



అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజలకు మరియు అద్దంకి నియోజకవర్గ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన (విద్యుత్) శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ రాష్ట్ర మరియు అద్దంకి నియోజకవర్గ ప్రజలకు 'నవ వసంతం – 2026' నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల కుదేలైన విద్యుత్ రంగాన్ని మళ్లీ గాడిలో పెడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అంధకారం లేని 'వెలుగుల ఆంధ్రప్రదేశ్'గా మార్చడమే మా లక్ష్యమన్నారు.

# ప్రజలకు మరింత చేరువలో సుపరిపాలన



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రజలకు మరింత చేరువగా పాలనను తీసుకురావాలన్న ఉద్దేశంతో రాష్ట్రం లో కొత్తగా కొన్ని జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు తెలిపారు. అద్దంకిలో నూతనంగా ఏర్పాటు చేసిన అద్దంకి రెవెన్యూ డివిజనల్ కార్యాలయంను బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు పాలనను మరింతగా చేరువ చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా కొన్ని జిల్లాలను, రెవెన్యూ డివిజన్ల ను, మండలాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లాలో అద్దంకి నియోజకవర్గాన్ని కలుపుతూ దర్శి నియోజకవర్గం లోని మండలాలను కూడా చేరుస్తూ మొత్తం 10 మండలాలతో కొత్తగా అద్దంకి రెవెన్యూ డివిజన్ ను ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. అదే విధంగా ప్రకాశం జిల్లా నుండి వేరుచేస్తూ కొత్తగా మార్కాపురం జిల్లా ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ రోజు ఉదయం మార్కాపురం జిల్లా ఇంచార్జి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు తీసుకోవడం జరిగిందన్నారు. అద్దంకి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కావడంతో డివిజన్ పరిధిలోని ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత దగ్గర అవడంతో పాటు ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలుతుందన్నారు. పిజిఆర్ఎస్ లో వచ్చే వినతుల్లో ఎక్కువ శాతం రెవెన్యూ సమస్యలపై రావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 29 నుండి జిల్లా కేంద్రంలో రెవెన్యూ క్లినిక్ లను ఏర్పాటు చేసి సత్వరమే రెవెన్యూ సమస్య ల పరిష్కారానికి క ృషి చేయడం జరుగుచున్నదన్నారు. త్వరలో డివిజన్ స్థాయిలో కూడా రెవెన్యూ క్లినిక్ లను ఏర్పాటు చేసి రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందరరేగా జిల్లా కలెక్టర్, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఇంచార్జి రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మీ ప్రసన్న తో కలిసి డివిజన్ పరిధిలోని రెవెన్యూ అధికారులతో సమావేశమై పాలనా విధానం పై దిశానిర్దేశం చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం పై జిల్లా పేరు మార్పును పర్యవేక్షించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి: ఎంపిపి



పర్చూరు, మేజర్ న్యూస్: మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులకు క ృషి చేయాలని ఎంపీపీ మేక ఆనంద కుమారి అన్నారు . బుధవారం స్థానిక ఎం ఆర్ సి సమావేశం హాలులో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని చెప్పారు. మండల అభివృద్ధికి తోడ్పడాలని చెప్పారు. సభ ప్రారంభానికి ముందు భగవద్గీత లోని 18 అధ్యాయాల్లోని శ్లోకాలను చెప్పి శ్రీ సచ్చిదానంద స్వామి వారి చేత బంగారు పతక అవార్డును గ్రహించిన వైస్ ఎంపీపీ కోట ప్రసన్నను ప్రజా ప్రతినిధులు దుశ్శాలువాతో సత్కరించారు . అనంతరం వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వి. ప్రద్యుమ్న కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రారంభించిందని చెప్పారు. ప్రజా ప్రతినిధులు, సచివాలయాల సిబ్బంది, పంచాయతీ సిబ్బంది సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలని. గ్రామీణ ప్రాంత ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న ఈ సర్వే ని కచ్చితత్వానికి దగ్గరగా ఉండేటట్లు సర్వే చేసి విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ ఎక్స్టెన్షన్ అధికారి తేజస్వి మాట్లాడుతూ రబీ సీజన్లో రాయితీపై శనగ విత్తనాలు జె జె 11రకం 134 క్వింటాళ్లు, కాగ్ టు రకం 180 క్వింటాలను రైతులకు అందజేసినట్లు చెప్పారు. అలాగే 1159 మెట్రిక్ టన్నుల ఎరువులను పంపిణీ చేసినట్టు చెప్పారు. రైతులందరూ తామ సాగుచేసిన పంటలను ఈ పంటలో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ నగదు జమ కాని రైతులు రైతు సేవ కేంద్రాల్లో సంప్రదించాలని చెప్పారు. వెటర్నరీ అధికారి మహాలక్ష్మి మాట్లాడుతూ పశుపోషకులు తమ పశువులకు వ్యాక్సినేషన్ చేయించుకోవాలని, వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జి ఎస్ డబ్ల్యూ ఎస్ షేక్ అబ్దుల్ ఖాదర్ జిలాని, ఇంచార్జ్ డిప్యూటీ ఎంపీడీవో ఎం.శ్రీనివాసరావు, ఏవో శకుంతల, సీనియర్ సహాయకులు పి.నారాయణ రావు, హౌసింగ్ రామకృష్ణ, ఎంఈఓ 2 వెంకట రామయ్య, పి.ఆర్ ఏ.ఇ శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.








# స్నేహశీలి.. ప్రగతి సిరి

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఆయన ప్రజల మనిషి.. అద్దంకి అభివృద్ధే శ్వాస.. ధ్యాసగా ముందుకు సాగుతున్నారు. తెల్లారింది మొదలు పొద్దుపొయే వరకు ప్రజల మధ్యే ఉంటూ.. వారి తలలో నాలుకలా వ్యవహరిస్తున్నారు. ఇటు ఎమ్మెల్యేగా నియోజకవర్గంలోనూ.. అటు మంత్రిగా రాష్ట్రంలోనూ ఏమైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే పరిష్కరిస్తూ.. నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయ సహకారాలతో అద్దంకి నియోజకవర్గాన్ని నెంబర్ వన్‌గా నిలిపేందుకు రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృషి చేస్తున్నారు.

## అయిదు సార్లు ఎమ్మెల్యేగా హ్యాట్రిక్

అవరోధాలు దాటుకుని, ప్రజల మనసులను గెలుచుకొని, అయిదు సార్లు ఎమ్మెల్యేగా గొట్టిపాటి రవికుమార్ అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోనే ఐదుసార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలిచిన ఏకైక వ్యక్తిగా గొట్టిపాటి రవికుమార్ చరిత్ర సృష్టించారు. ఆయన పెదనాన్న, మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు వారసుడిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన రవికుమార్ అనతి కాలంలోనే రాజకీయ ఉద్దండులను ఓడించి చరిత్ర సృష్టించారు. రాజకీయ క్రీడలో తనకు ఎదురులేదని నిరూపించారు.

## రవికుమార్‌కు కలిసొచ్చాయి..

గొట్టిపాటి రవికుమార్ విజయానికి అనేక అంశాలు కలిసి వచ్చాయి. వివాద రహితుడుగా, మ ృదు భాషిగా, స్నేహశీలిగా, ప్రజల కష్టసుఖాల్లో భాగం పంచుకునే వ్యక్తిగా ప్రజల్లో మంచి పేరు ఉంది. కష్టాల్లో ఏ వ్యక్తి ఉన్నా పార్టీ రహితంగా ఇంటికి వెళ్లి పలకరించే వ్యక్తిత్వం కలిగిన నాయకుడు రవికుమార్ అనే ముద్ర ప్రజల్లో ఉంది. ప్రభుత్వం ఆయనను పెట్టిన ఇబ్బందులు, వాటిని ఎదుర్కొని ధీటుగా నిలబడిన వైనం ప్రజలను ఆయన వైపు నిలిచేటట్టు చేసింది.

## 2004లో మార్టూరు నుంచి..

గొట్టిపాటి రవికుమార్ తన రాజకీయ ప్రయాణాన్ని కాంగ్రెస్ పార్టీతో ప్రారంభించారు. 2004లో జరిగిన ఎన్నికల్లో మార్టూరు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఆయన సోదరుడు గొట్టిపాటి నరసింహారావుపై విజయం సాధించారు. నియోజవర్గాల పునర్విభజనలో మార్టూరు రద్దు కావడంతో 2009 ఎన్నికల్లో సీనియర్ నాయకులు





కరణం బలరామకృష్ణమూర్తిపై అద్దంకి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. 2014లో అద్దంకిలో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి కరణం వెంకటేష్‌పై విజయం సాధించి తండ్రి కొడుకులపై విజయం సాధించి చరిత్ర స ృష్టించారు. గెలిచిన రెండేళ్లకు అప్పటి అధికార టిడిపిలో చేరారు. 2019 ఎన్నికల్లో బాచిన చెంచు గరటయ్యపై 12,500 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 2024లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి పానెం చినహనిమిరెడ్డిపై 25 వేల ఓట్ల మెజారిటీ గెలిచి తిరుగులేని నేతగా గుర్తింపు తెచ్చుకున్నారు.

## ఎన్నో అవరోధాలను ఎదుర్కొని..

వైసీపీ ప్రభుత్వంలో ఆయనపై కక్ష కట్టి తీవ్ర ఇబ్బందులకు గురి చేసింది. తనకున్న వ్యాపారాలన్నింటిని నిలిపివేసింది. ఆర్థిక వనరులపై దెబ్బకొట్టి.. ఎక్కడికక్కడ కట్టడి చేసింది. ప్రజాభిమానం గల రవికుమార్‌ను ఎలాగైనా ఎన్నికల్లో ఎదుర్కొని ఓడించాలని వైసీపీ పట్టుదలతో అనేక ఇబ్బందులు పెట్టింది. అయినా.. ఇబ్బందులను తట్టుకొని, నిరంతరం ప్రజల్లో ఉంటూ, తనకున్న ప్రజాభిమానం చెక్కు చెదరలేదని నిరూపించుకున్నారు.

## ప్రధాన సమస్యలపై దృష్టి

అద్దంకి నియోజవర్గంలో దశాబ్దాలుగా పేరుకుపోయిన సమస్యలపై ద ృష్టి సారించారు. రైతాంగ వ్యవసాయానికి ఎంతో ఉపయోగపడి. 30 వేల ఎకరాలకు పైగా సాగునీరు, 10 గ్రామాలకు తాగునీటి సమస్య పరిష్కారం కానున్న పోలిరెడ్డి ఎత్తిపోతల పథకం, భవనాసి రిజర్వాయర్ నిర్మాణం వంటి సమస్యలు, అద్దంకిలో టిడ్కో గృహాల సమస్యలు, గుండ్లకమ్మ ప్రాజెక్ట్ నిర్వాసితుల సమస్యలపై ప్రధానంగా దృష్టి సారించారు.

## 2025లో ఏపి బెస్ట్ మినిష్టర్ గొట్టిపాటి

పాలన తీరు ప్రామాణికంగా చూస్తే 2025లో ఏపీ బెస్ట్ మినిష్టర్ గా గొట్టిపాటి రవికుమార్ మంచి మార్కులు తెచ్చుకుంటున్నారు. మంత్రులుగా ఉన్న వారిలో ఎవరు బాగా పని చేస్తున్నారు? ఎవరు బెస్ట్ మినిస్టర్ అని పించుకుంటున్నారనేది ఆసక్తిగా మారింది. ఈ విషయంలో విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్న గొట్టిపాటి రవికుమార్ మంచి మార్కులు తెచ్చుకుంటున్నారు. ప్రస్తుతం నిరంతర విద్యుత్‌పైనే అన్ని వ్యవస్థలు ఆధారపడి ఉన్నాయి. ప్రజల్లోనూ దీనిపైనే ఎక్కువగా చర్చ నడుస్తోంది. నీళ్లులేకపోయినా.. ఓ గంట ఉంటారేమో.. కానీ, కరెంటు లేకుండా పట్టుమని పది నిమిషాలు కూడా ఉండలేని పరిస్థితి నెలకొంది. అలాంటి శాఖ విషయంలో అప్రమత్తంగా ఉంటూ.. నిరంతరం ప్రజలకు చేరువ అవుతూ.. ధరలు పెరగకుండా చూసుకుంటూ.. తనదైన శైలిలో గొట్టిపాటి రవికుమార్ ముందుకు సాగుతున్నారు. సుదీర్ఘకాలంగా విద్యుత్ సౌకర్యం లేని ప్రాంతాల్లో విద్యుత్ వెలుగులు విరబూయిస్తున్నారు. అదే విధంగా నిరంతరం నాణ్యమైన విద్యుత్ ఇచ్చేలా కూడా చర్యలు తీసుకుంటున్నారు. మరీ ముఖ్యంగా తన శాఖకు సంబంధించిన సమస్యల పరిష్కారం విషయంలోనూ గొట్టిపాటి స్పష్టమైన వైఖరితో ఉన్నారు.

ప్రధానంగా ఎప్పుడూ.. విద్యుత్ చార్జీల పెంపు వ్యవహారం ప్రజలను సతాయిస్తూనే ఉంటుంది. ఈ ఏడాది కూడా అలాంటి పరస్థితి ఏర్పడింది. అయితే..ఈ సమస్యను సానుకూలంగా పరిష్కరించడంలో గొట్టిపాటి కృషి అభినందనీయమని అంటున్నారు పరిశీలకులు. ధరలు పెరగకుండా చూసుకున్నారు. అదేసమ యంలో ఈ ఏడాది సెప్టెంబరు నుంచి 13 పైసల చొప్పున యూనిట్‌కు తగ్గించారు. తద్వారా.. విద్యుత్ విషయంలో ప్రజల్లో అసంత ృప్తి పెరగకుండా చూసుకుంటున్నారు. మరోవైపు.. విద్యుత్ కొనుగోళ్లను కూడా ముందుకు తీసుకువెళ్తున్నారు. అందుకే.. ఈ ఏడాది ఉత్తమ మంత్రిగా గొట్టిపాటి నిలిచారన్నది వాస్తవం.
















## సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి గొట్టిపాటి

పంగులూరు, మేజర్ న్యూస్: పత్రికా రంగంలో తనదైన ముద్ర వేస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న పత్రిక సూర్య అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని నూజిలపల్లి గ్రామంలో సూర్య దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి సూర్య పత్రిక కృషి చేస్తుందని అన్నారు. పత్రిక యాజమాన్యాన్ని, విలేకరులను అభినందించారు. సూర్య పత్రిక భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, పాఠకులకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్, మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, వైస్ ఎంపీపీ యర్రం శ్రీనివాసరెడ్డి, కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, బాచిన చౌదరి బాబు, బాచిన త్రివేణి బాబు, బత్తుల వెంకట్రావు, గుడిపాటి సుబ్బారెడ్డి, యెనికపాటి శ్రీనివాసరావు, యెనికపాటి కృష్ణమోహన్, గుదిబండ్ల చిన్న ఆదిరెడ్డి, వలపర్ల సుబ్బారావు, అమర్తపూడి చిన్న , సూర్య దినపత్రిక అద్దంకి, పంగులూరు, బల్లికురవ, సంతమాగులూరు విలేకరులు జి అశోక్, ఎం శ్రీహర్ష,కె. నరేంద్ర, ఆర్ ఆదిశేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: పేదల సేవలో భాగంగా బుధవారం మండల పరిధిలోని కనపర్తి, చిన్నంగారిపాలెం, కుక్కలవారిపాలెం గ్రామాల్లో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీలో శాసన సభ్యులు బీఎన్ విజయ కుమార్ పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామాల్లో పలు సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ ముప్పవరపు సుచిత్ర వీరయ్య, ఎంపిడివో రవి, మండల పార్టీ అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్, నియోజకవర్గ రైతు అధ్యక్షులు ఇంటూరి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఈదర నాని, గ్రామ పార్టీ అధ్యక్షులు ఏడుగుండ్ల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు చాట్ల నారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్ కుక్కల నాగార్జునరెడ్డి, తిరుపతి శ్రీనివాసరావు, కుక్కల ఏడుకొండలురెడ్డి, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





ముక్కోటి ఏకాదశి సందర్భంగా బుధవారం తిరుమలలోని అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, వారి కుటుంబ సభ్యులు

# కొత్త సంవత్సర సందడి







ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: కొత్త సంవత్సరం..కొంగొత్త ఆశలతో 2026కు ఒంగోలు నగర ప్రజలు ఘన స్వాగతం పలికారు. బుధవారం ఎక్కడ చూసినా నగర మంతా సందడి వాతావరణం కనిపించింది. బేకరీలు,స్వీటు, పండ్ల దుకాణాలు, బొకే షాపులు, గిఫ్ట్ షాపులు, ఫ్యాన్సీ, వస్త్ర, నగల దుకాణాలు, పూలకొట్లు, పూలమొక్కల షాపుల వద్ద ప్రజల రద్దీ కనిపించింది. దేవాలయాలు,చర్చిలు, మసీదులు వద్ద ప్రజల తాకిడి ఎక్కువగా కనిపించింది. వివిధ రకాల వస్తువులు కొనుగోలు చేయడానికి ప్రజలు వీధుల్లోకి రావడంతో ప్రధాన వీధుల్లో ట్రాఫిక్ రద్దీ కనిపించింది. బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్,గాంధీరోడ్డు, ట్రంకురోడ్డు, కర్నూలు రోడ్డు, కొత్త మార్కెట్ ప్రాంతాలలో జనాలు రద్దీగా కనిపించారు. అర్ధరాత్రి 12 గంటలకు 2025 పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2026 కొత్త సంవత్సరానికి ప్రజలు కేరింతలు కొడుతూ స్వాగతం పలికారు. గెట్‌టు గెదర్, పార్టీలు, ఫంక్షన్‌లతో నగరంలో నగరంలో నూతన సంవత్సర కళ ఉట్టి పడింది. స్నేహితులు, బంధువులు, ఆత్మీయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పే పనిలో ప్రజలు బిజీగా గడిపారు. బాణాసంచా వెలుగులు, యువత కేరింతలు ప్రధాణ ఆకర్షణగా నిలిచాయి.బార్లు, రెస్టారెంట్లు, వైన్ షాపులు, హోటల్స్ వద్ద సందడి వాతావరణం కనిపించింది. రాజకీయ నాయకుల గృహాలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల ఇళ్లవద్ద కోలాహలం కనిపించింది. నగరంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నెల్లూరు మాగుంట కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు





ఒంగోలు, మేజర్‌న్యూస్ : నెల్లూరులోని మాగుంట కార్యాలయంలో మాగుంట అభిమానులు బుధవారం న్యూ ఇయర్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన న్యూ ఇయర్ కేక్‌ను ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి కట్ చేశారు. ప్రజలందరికి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ముందుగా నెల్లూరులోని మాగుంట కార్యాలయంలో రఘురామ్ ముదిరాజ్, సివీ శేషరెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేశారు. అదే విధంగా పుట్టా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యూ ఇయర్ కేక్‌ను కట్‌చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. అదే విధంగా హిరో షోరూం అధినేత రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి 2026 నూతన సంవత్సర శు భాకాంక్షలను తెలియజేశారు.



## తైక్వాండోలో ప్రతిభ చాటిన ఆర్‌వివి స్కూలు విద్యార్థులు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో ఆర్.వి.వి హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఇటీవల తెనాలి పట్నంలో జరిగిన రెండవ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫెడరేషన్ 2025-26 టైక్వాండ్ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో స్కూల్ విద్యార్థినీలు వడ్లమూడి దీపిక, ఉప్పుగుండూరు ప్రవళిక, దేవరకొండ కీర్తనలు కాంస్య పథకాలను గెలుపు పొందడం పట్ల స్కూల్ కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ గుమ్మడి నరేష్, కిషోర్ హర్షం వ్యక్తం చేశారు. చిన్నారులకు విద్యా విజ్ఞానంతో పాటు ఇలాంటి పోటీలు నిర్వహించడం ద్వారా మానసిక ఉల్లాసాన్ని ధైర్యాన్ని పెంపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యంతో పాటు విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన డాక్టర్ లక్ష్మీ దంపతులు



దర్శి మేజర్‌న్యూస్: దర్శి, ముండ్లమూరు మండలాల్లోని పలువురుని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి టిడిపి నాయకులూ డాక్టర్ కడియాల లలిత్సాగర్ పరామర్శించారు. ఆయనను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ముండ్లమూరు గ్రామ మాజీ సర్పంచ్ బేతపూడి బ్రహ్మేశ్వరరావు ఇటీవల కాలు ఆపరేషన్ చేపించుకోగ ఈరోజు వారి నివాసంనకు వెళ్లి పరామర్శించిన దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నారప శెట్టి పిచ్చియా పిచ్చయ్య, అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, డీసీ అధ్యక్షులు కామిరెడ్డి వెలుగొండ రెడ్డి, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ముండ్లమూరు మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, ముండ్లమూరు గ్రామ సర్పంచి మెదరమెట్ల నారాయణమ్మ, మాజీ మండల టిడిపి అధ్యక్షులు సోమేపల్లి శ్రీను మండలంలోని వివిధ హోదాలో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు క్లస్టర్లు యూనిట్ బూతు ఇన్చార్జీలు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర కానుకగా ఒక రోజు ముందుగానే పింఛన్ల పంపిణీ

### మాజీ ఎమ్మెల్యే పాపారావు

దర్శి, మేజర్‌న్యూస్: నూతన సంవత్సర కానుకగా లబ్ధిదారులకు ఒక రోజు ముందుగానే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు అన్నారు. దర్శి పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో డివి ఎస్ నగర్‌లో కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లను ఒక రోజు ముందుగా పెన్షన్ లను మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, చైర్మన్ దారం నాగవేణి- సుబ్బారావు, పట్టణ పార్టీ అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ, నాయకులు శ్రీనాథ్, దినకర్, సత్యం, శివకృష్ణ పంపిణీ చేశారు.

## నూతన జిల్లా ఇన్చార్జి కలెక్టర్, ఎస్పీకి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యేలు, నాయకులు





సూర్యప్రతినిధి మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లాకు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడానికి వచ్చిన ఇంచార్జ్ కలెక్టర్ పి.రాజాబాబుకి ఘన స్వాగతం పలికిన మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి , జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్. నూతనంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు కావడంతో మార్కాపురం పట్టణం తర్లుపాడు రోడ్డు ఆర్ అండ్ ఆర్ కాలని నందు కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవానికి హాజరైన రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఇంచార్జ్ కలెక్టర్ పి.రాజాబాబు, ఇంచార్జ్ ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి , కనిగిరి శాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఏపీ మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య , టీడీపీ ఎర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ . అనంతరం ఇంచార్జ్ కలెక్టర్ పి.రాజాబాబు బాధ్యతలు చేపట్టారు. అలాగే కలెక్టరేట్ ఆవరణంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అనంతరం ఎస్పీ కార్యాలయం నందు ఇంచార్జ్ ఎస్పీగా హర్షవర్ధన్ రాజు బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్, రెవిన్యూ ఉన్నత అధికారులు, ఎన్డీఏ కూటమి, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఒక రోజు ముందుగానే నూతన సంవత్సర కానుక

చీరాల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు పొందుతున్న అర్హులకు ఒక రోజు ముందుగానే నూతన సంవత్సరం వేడుకలు ప్రారంభమయ్యా యని చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారు తెలిపారు. చీరాల పట్టణంలోని 22వ, 15వ వార్డులతో పాటు చీరాల మండలం ఈపురుపాలెం గ్రామంలో ఆయన కూటమి నాయకులతో కలిసి ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లను అర్హులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రతి నెలా 1వ తేదీన పెన్షన్ల పంపిణీ జరుగుతుందని, అయితే జనవరి 1వ తేదీ నూతన సంవత్సరం సెలవు కావడంతో ఈ నెలకు సంబంధించిన



పెన్షన్లను ఒక రోజు ముందుగానే అర్హులకు అందిస్తున్నామని తెలిపారు. అలాగే కొత్తగా మంజూరైన పెన్షన్లను కూడా ఈ రోజు నుంచే పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రతి నెలా ఖచ్చితంగా ఒకటవ తేదీనే పెన్షన్లను అర్హుల ఇళ్ల వద్దకే వెళ్లి అందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. గడిచిన 18 నెలల్లో సీఎం రిలీఫ్ ఫండ్ కింద 677 మందికి రూ.6.58 కోట్ల సాయం అందించామని, ఇది చీరాల చరిత్రలోనే ఒక రికార్డుగా నిలిచిందన్నారు. ఈ విజయాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి పారదర్శక పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. గతంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల కోసం ప్రజలు ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదన్నారు. గత వైసీపీ హయాంలో ఒక్క చెక్కు కూడా మంజూరైన దాఖలాలు లేవని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ముందస్తు పింఛన్లు పంపిణీ

పీసీపల్లి, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఒక రోజు ముందుగానే లబ్దిదారులకు పంపిణీ చేశారు. అధికారులతో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం 6.30 గంటల నుంచే సచివాలయ సిబ్బంది గ్రామాలకు చేరుకొని పింఛన్ లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి నగదు అందజేశారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు సహా అర్హులైన లబ్ధిదారులు ఇంటి వద్దే పింఛన్ అందుకోవడంతో హర్షం వ్యక్తం చేశారు. పామూరు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పింఛన్ పంపిణీ కార్యక్రమం జరిగింది.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని శివరామ పురం గ్రామంలో ఎన్టీఆర్- భరోసా పెన్షన్స్ పంపిణీ - కార్యక్రమంలో ఒంగోలు డిఎల్‌డివో సువార్త, స్థానిక ఎంపీడీవో పి.అజిత పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం సచివాలయం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. హాజరు పట్టిక పరిశీలించి, తప్పనిసరిగా ప్రభుత్వం కేటాయించిన సమయంలో బయోమెట్రిక్ హాజరు మార్కు, చేయాలని తెలిపారు అలాగే కౌశలం, ఏంబియూ- సర్వే, ఈకేవైసి, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలు వేగవంతంగా చేయాలి అని చెప్పారు. ముఖ్యంగా పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, గ్రామాన్ని పరిశుభ్రంగా వుండే విధంగా చర్యలు తీసుకోవాలి అని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పి.అజిత, డిప్యూటీ ఎంపీడీఓ వి.శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, గ్రామ నాయకులు మారిశెట్టి హనుమంతరావు, జి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండల ప్రజలందరికీ శాం తి, సౌభాగ్యం, అభివృద్ధితో 2026 సానుకూల మార్పుల సంవత్సరం కావాలని మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు తెలియజే శారు. నూతన సంవత్సరం ప్రతి కుటుంబ జీవితంలో శాంతి, సుఖసంతోషాలు, సౌభాగ్యం, అభివ ృద్ధి చెందాలని మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## పది విద్యార్థులకు అల్పాహారం



పీసీపల్లి, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఆకలి సమస్యను దృష్టిలో ఉంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సాయంత్రం అల్పాహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాదీ 10వ తరగతి విద్యార్థులతో పాటు బస్సుల్లో దూర గ్రామాల విద్యార్థుల కోసం ప్రసిద్ధ పారిశ్రామికవేత్త, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు ఆర్థిక సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోటపాటి జనార్దన్ రావు తల్లి బొట్లగూడూరు మాజీ సర్పంచ్ కోటపాటి విశాలక్షమ్మ హాజరై విద్యార్థులకు అల్పాహారం అందిస్తూ ప్రారంభం చేశారు. ప్రతి సంవత్సరం కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమం బొట్లగూడూరు ప్రాంతంలో విద్యాభివ ృద్ధికి ఆదర్శంగా నిలుస్తోందని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. బాలకృష్ణ, ఉపాధ్యాయులు మార్నేని రామారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జోనల్ లెవెల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ





రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రత్యేక అవసరాలు గల పిల్లల జోనల్ లెవెల్ పోటీలలో పట్టణం లోని భవిత పాఠశాల విద్యార్థి ఎస్.కె అహ్మద్ ఎంపికయ్యారని పాఠశాల ఉపాధ్యాయురాలు సుకన్య, అనురాధ బుధవారం తెలిపారు. ఇటీవల ఒంగోలులో జరిగిన జోనల్ లెవెల్ బాపట్ల ప్రకాశం నెల్లూరు జిల్లాలకు చెందిన ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ఎవరెస్ట్ బెస్ట్ క్యాంపు కొరకు పోటీలను నిర్వహించారని భవిత పాఠశాల రేపల్లె ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఎస్కె అహ్మద్ రన్నింగ్ పోటీలో మొదటి స్థానం లాంగ్ జంపు లో రెండో స్థానం సాధించారని రాష్ట్ర వ్యాప్తంగా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారిని ఎవరెస్టు శిఖరాన్ని ఎక్కిస్తారని వారు తెలిపారు. ఆర్ట్ అండ్ కల్చర్ ప్రోగ్రాం డ్రాయి ంగ్ పోటీల లో కే అక్షయ మొదటి స్థానం పాట లు పోటీల లో జి శైలజ రెండో స్థానం సాధించారని తెలి పారు. ఇం క్లూస్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ మట్టా జ్యోష్ణ, సహాయ సహకారాలు అందించారు.

## జనవరిలో జాబ్ క్యాలెండర్ ఇవ్వాలి



పీసీపల్లి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 18 నెలలు గడిచినా నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం దారుణమని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి.ప్రభాకర్ నారు. పట్టణంలోని గుజ్జుల ఎల్లమందరెడ్డి భవన్‌లోని సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పిన ప్రభుత్వం రెండు జనవరిలు దాటినా ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగం వచ్చేవరకు నిరుద్యోగులకు రూ.3000 భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో వేల ఖాళీలు ఉన్నా భర్తీకి ముందుకు రాకపోవడం నిరుద్యోగులపై నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీలను భర్తీ చేయాలని లేకపోతే చలో అసెంబ్లీకి పిలుపునిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు మహేష్, మహేంద్ర, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అన్న



మార్కాపురం, మేజర్‌న్యూస్: కొత్త ఆశలు, కొత్త సంకల్పాలతో ఈ నూతన సంవత్సరం మీ జీవితంలో ఆనందం, ఆరోగ్యం, విజయాలు నింపాలని ఆకాంక్షిస్తూ గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి అన్నా రాంబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.



## మంత్రి గొట్టిపాటి చిత్రపటానికి పాలాభిషేకం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకిని ప్రకాశం జిల్లాలో విలీనం మరియు అద్దంకి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు పట్ల మంత్రి గొట్టిపాటి చిత్రపటానికి అద్దంకిలో పాలాభిషేకం చేశారు. ప్రజాభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ శాఖ మంత్రి లోకేష్ బాబు స్థానిక ఎమ్మెల్యే విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఈ సందరరేగా అభినందనలు తెలిపారు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అద్దంకి పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అద్దంకి పట్టణ అభివ ృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు అధ్యక్షత వహించగా పలువురు వారి వారి ఆనందోత్సాహాన్ని వ్యక్తపరిచి గొట్టిపాటి రవికుమార్ కు అభినందనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలోని నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన బొమ్మిడి రామకృష్ణ

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నేటి దినపత్రిక సూర్య 2026 నూతన సంవత్సర క్యాలండర్‌ను రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెలేఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రజల ద ృష్టికి తీసుకెళ్లడంలో పత్రికల పాత్ర కీలకమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త ఇంద్ర గుప్తా, టీడీపీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్, టీడీపీ నాయకులు నాయుడు నరసింహామూర్తి, కన్నా నరసింహారావు, వెంకటేశ్వర్లు, పవన్, టీడీపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రజలకు సమాచారాన్ని చేరవేయడంలో నేటి దినపత్రిక సూర్య ముందుంటుందని నిజాన్ని నిర్భయంగా ప్రచురించగలిగే పత్రికని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, గుర్రం మురహరి రావు, చింతారావు, మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యక్తిగత సహాయకులు ధర్మతేజ, స్టాఫ్ రిపోర్టర్ నాగుల పున్నారావు, చెరుకుపల్లి రిపోర్టర్ శ్రీహరి, రేపల్లె పట్టణ, రూరల్ విలేకరులు కనపర్తి వెంకయ్య వాకా చిరంజీవి పాల్గొన్నారు.

## చాముండేశ్వరి స్వామిని దర్శించుకున్న ప్రజాపతి



పీసీపల్లి, మేజర్ న్యూస్: శ్రీ కుమ్మర శాలి వాహన సంఘం అధ్యక్షులు గురజాల శ్రీనివాసులు ప్రజాపతి మైసూర్ ప్యాలెస్ లో వెలిసి ఉన్న చాముండేశ్వరి స్వామిని దర్శించుకున్నారు. అయ్యప్ప మాల ధరించి శబరిమల యాత్ర వెళుతున్న సందర్భంగా చాముండేశ్వరి స్వామిని దర్శించుకున్నారు.






# ప్రజల ఆకాంక్షల మేరకే కూటమి పాలన

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఇచ్చిన హామీకి కట్టుబడి అన్ని ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. మార్కాపురం జిల్లా ఏర్పాటే దీనికి నిదర్శనమని అన్నారు. నూతనంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో బుధవారం పట్టణ శివారులోని ఆర్ అండ్ ఆర్ కాలనీలోని భవనములో ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఇన్చార్జి కలెక్టర్ శ్రీ.పి.రాజాబాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, మారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుమల అశోక్‌రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరీక్షన్‌బాబు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టరేట్ను ప్రారంభించడానికి వస్తున్న వీరికి స్థానిక ప్రజలు, అధికారులు ఘన స్వాగతం పలికారు. బాణసంచా కాలుస్తూ డప్పు వాయిద్యాలతో ఆహ్వానించారు. జిల్లా ఇన్చార్జి కలెక్టర్‌గా రాజాబాబు బాధ్యతలు స్వీకరించి ఈ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. హామీ ఇచ్చిన మేరకు మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేశామని, అదేవిధంగా వెలుగొండను కూడా పూర్తిచేసి ఈ ప్రాంత ప్రజలకు తాగు, సాగు నీటిని అందిస్తామని స్పష్టం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ నూతన జిల్లా ఏర్పడటం వలన అన్ని శాఖల ఉన్నతాధికారులతో పాటు ఎస్పీ, కలెక్టర్ కూడా ప్రజలకు అందుబాటులో ఉంటారని చెప్పారు. వెలుగొండ ప్రాజెక్టుతో పాటు ఇప్పటికే ఈ ప్రాంతంలో పరిశ్రమల స్థాపనకు అడుగులు పడ్డాయి అన్నారు. రానున్న రోజుల్లో అభివృద్ధి చెందిన ప్రాంతంగా మార్కాపురం మారుతుంది అన్నారు. ఎస్పీ మాట్లాడుతూ మార్కాపురం జిల్లా ఏర్పడటం వలన శాంతిభద్రతలపై మరింత ద ృష్టి పెట్టే అవకాశం లభించింది అన్నారు. మొట్టమొదటి ఎస్పీగా తాను ఉండే అవకాశం రావడాన్ని అద ృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. దామచర్ల సత్య మాట్లాడుతూ భౌగోళికంగా వేరుపడినప్పటికీ అన్ని ప్రాంతాల అభివ ృద్ధి కోసం సమిష్టిగా ముందుకు వెళ్దామని పిలుపునిచ్చారు. మార్కాపురం ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కాపురం జిల్లా కోసం 2 నెలలకు పైగా ఈ ప్రాంత ప్రజలు గతంలో పోరాడారని, అదే స్ఫూర్తితో జిల్లా అభివ ృద్ధి కోసం పాటుపడాలని కోరారు. మార్కా'పూర్' అని కాకుండా, అభివ ృద్ధి ప్రతిధ్వనించేలా ఇకనుంచి మార్కా'పురం' అని పిలుచుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. మార్కాపురం జిల్లాను ' చంద్రన్న మార్కాపురం జిల్లా'గా పేరు మార్చేలా అందరూ మరోసారి క ృషి చేయాలని ఆయన అన్నారు. అధికార యంత్రాంగానికి ప్రజలందరూ సహకరిస్తారని, అదేవిధంగా జిల్లా అభివ ృద్ధికి అధికారులు కూడా తమ వంతు పాత్ర పోషించాలని ఆయన కోరారు. వెలుగొండ ప్రాజెక్టును కూడా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేస్తుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అక్కడ తాను గుడి కట్టిస్తానని ప్రకటించారు. గిద్దలూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా పరిపాలన కేంద్రం అందుబాటులో ఉండటం వలన ప్రభుత్వ సేవలు, అభివృద్ధి వేగవంతమవుతాయి అన్నారు. కనిగిరి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంత అభివ ృద్ధిపై ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ద ృష్టి పెట్టినట్లు చెప్పారు. వివిధ ప్రాజెక్టులకు నిధులు కేటాయించేలా చూడడమే దీనికి నిదర్శనం అన్నారు. గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ మార్కాపురం జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల నుంచి కూడా వలస కూలీలు ఎక్కువగా ఉంటున్నారని, నూతనంగా జిల్లా ఏర్పడటం వలన ఈ పరిస్థితిలో మార్పు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డిఆర్ఓ బి.చిన ఓబులేసు, మార్కాపురం ఇన్చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాస్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్, పలు శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం అధికారులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. నూతన జిల్లా అభివ ృద్ధి పథంలో నడిచేలా పనితీరుపై ఆయన దిశా నిర్దేశం చేశారు.

### జిల్లా వచ్చింది... పేరు మారింది

ప్రజల ఆకాంక్ష తీరింది. మార్కాపురం జిల్లా ఆవిష్కృతమైంది. అది ప్రతిబింబించేలా ప్రభుత్వ కార్యాలయా లపై పేరు మారింది. ఆ విషయం ప్రస్ఫుటించేలా రాష్ట్ర సాంఘిక సక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పి.రాజాబాబు, ఇన్చార్జి ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుమల అశోక్‌రెడ్డి, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, ఇతర ప్రజా ప్రతినిధుల సమక్షంలో కార్యాలయాలపై ఉన్న జిల్లా పేరును అధికారులు మార్పించారు. మార్కాపురం తహసిల్దార్ కార్యాలయం, పట్టణంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లపై ఉన్న 'ప్రకాశం జిల్లా'ను ' మార్కాపురం జిల్లా'గా మార్చారు.

# పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ఏలూరి

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారులకు నగదు పంపిణీ ఇంకొల్లు పంచాయతీ కార్యాలయంలో బుధవారం జరిగింది. అనంతరం పంచాయతీ కార్యాలయం ఆవరణలో రూ.4 లక్షలతో దాతలు నిర్మించిన నూతన వేదికను కలెక్టర్ వినోద్‌కుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కలిసి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు. పేదలు, నిరుపేదలను సంరక్షించడానికే పింఛన్ పథకాన్ని ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తుందని కలెక్టర్ చెప్పారు. వృద్ధ తల్లిదండ్రులను పిల్లలు విస్మరించరాదని సూచించారు. పింఛన్ పంపిణీ సమయంలోనైనా తల్లిదండ్రులను పరామర్శించాలన్నారు. నూతన సంవత్సరంలో జిల్లాలలో మార్పులు వచ్చాయన్నారు. బాపట్ల జిల్లా 20 మండలాలకు చేరడం, అద్దంకి నియోజకవర్గంలో ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. బ్లాక్ బర్లీ పొగాకును ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా కొనుగోలు చేసిందన్నారు. మిగిలిపోయిన మరికొంత పొగాకు కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామన్నారు. ఇంకొల్లు మండలంలో ఆటోనగర్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ప్రతి నెలలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నామని, యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల కార్పొరేషన్ చైర్మన్ విజయకుమార్, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, ఉప కలెక్టర్ లవన్న, మండల ప్రత్యేక అధికారి శాఖ సహాయ సంచాలకులు రమేష్ బాబు, ఏఎంసీ చైర్మన్ వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

### పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, మేజర్‌న్యూస్: గ్రామాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. సూదివారిపాలెం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సూదివారిపాలెంను అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా నిలిపే బాధ్యత నాదే' అని తెలియజేశారు.









సూర్య www.suryaa.com
గురువారం 1 జనవరి 2026



# అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: ఇన్చార్జి ఆర్డీవో



అద్దంకి, మేజర్‌న్యూస్: పరిపాలనా వికేంద్రీకరణ, అన్ని ప్రాంతాల సమగ్రాభివ ృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అద్దంకి ఇన్చార్జి రెవిన్యూ డివిజనల్ అధికారిణి కె. లక్ష్మీప్రసన్న అన్నారు. ఆర్ అండ్ బి బంగ్లా వద్ద నూతన కార్యాలయాన్ని ఆమె బుధవారం ఉదయం ప్రారంభించారు. తాత్కాలిక ప్రాతిపదికన అధికారి కార్యాలయం, సిబ్బంది గదిని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన ఆర్డీవో లక్ష్మీప్రసన్న విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ తోపాటు విద్యుత్తు శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ కృషి వల్లనే నూతన జిల్లాలు, రెవిన్యూ డివిజన్ కార్యాలయాలు ఏర్పాటయ్యాయన్నారు. చీరాల నుంచి ఐదు, ఒంగోలు నుంచి రెండు, కనిగిరి నుంచి మూడు మండలాలు కలిపి అద్దంకి రెవిన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పాటు అయిందన్నారు. అద్దంకి నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛగా ఉన్న రెవిన్యూ డివిజన్ ఏర్పాటు తోపాటు ప్రకాశం జిల్లాలో విలీనం చేయడంతో అద్దంకి ప్రజల చిరకాల కోరిక నెరవేరినట్లయిందన్నారు. రెవిన్యూపరమైన సేవలు అందించేందుకు తాము నిరంతరం అందుబాటులో ఉంటామని వెల్లడించారు. అద్దంకి, దర్శి నియోజకవర్గంలోని ఆయా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.



## విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కనగాల

కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు గ్రామంలో ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ స్కూల్ లో 2025 సంవత్సరపు క్రీడా విభాగాల్లో వివిధ కేటగిరీలో గెలుపొందిన చిన్నారు లకు,బహుమతులు ప్రధానోత్సవం చేసిన రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి మరియు మండల పరిషత్ మాజీ అధ్యక్షులు డాక్టర్ కనకాల మధుసూదన్ ప్రసాద్, సందరరేగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు ఈ వయసునుండే క్రీడల మీద మక్కువ చూపాలన్నారు, విద్యార్థులను నేటితరానికి భావి భారత పౌరులుగా తీర్చి దిద్దే బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం మరియువిద్యార్థులు పాల్గొన్నారు.



## పెన్షన్ పంపిణీ ఎంపీడీవో

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఎంపీడీవో బి బాబురావు డిప్యూటీ ఎంపీడీవోలు జి రామకృష? పల్నాడు శ్రీరాములు పర్యవేక్షించారు. ఈ సందరరేగా ఎంపీడీవో మాట్లాడుతూ లబ్ధిదారుల అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, దీనిని అందరూ మంచిగా ఉపయోగించుకోవాలని కోరారు.

## ప్రతి ఆడపిల్ల ధైర్యంగా ఉండాలి: ఆర్డివో



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థిని ధైర్యంగా ఉంటూ తమలో ఏమైనా బాధ ఉంటే బయటికి చెప్పుకోవడం వల్ల వారిలో ఆందోళన తగ్గుతుందని ఆర్డిఓ రామలక్ష్మి సూచించారు బుధవారం పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహంలో దాతలు తలశిల దినేష్ పాములపాటి సందీప్ సహకా రంతో బాలికలకు బెడ్స్ అందజేశారు ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడు తూ వసతి గృహాలలో ఉంటూ విద్యనభ్యసించే ప్రతి ఒక్కరిలో సృజనాత్మకత ఎంతగానో ఉంటుందని ప్రతి విద్యార్థిని తమలో దాగి ఉన్న స ృజనాత్మకతను వెలికి తీసి దానికి తగ్గట్టుగా విద్యనభ్యసించాలని ఆర్డీవో కోరారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న వారికి దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించడం వల్ల విద్యార్థులు మంచి విద్యను పొందటానికి అవకాశం ఉంటుందని దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమం లో బీసీ హాస్టల్ నోడల్ ఆఫీసర్ తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు , మున్సిపల్ కమిషనర్ కే సాంబ శివరావు, బీసీ సంక్షేమ అధికారి నాగేశ్వరరావు, వార్డెన్ వనిత, ఇన్చార్జ్ ఆర్ ఐ పెదలంక రాం బాబు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



## మై టిడిపి ఆప్ విజయవంతం చేసిన కార్యకర్తకు గుర్తింపు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మై టిడిపి యాప్ ద్వారా విజయవంతం చేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపుగా ప్రశంసాపత్రాలను బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అందజేశారు . ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టెక్నాలజీ ఆధారంగా ముందుగా గుర్తింపు పొందిన వారితో పాటు ప్రతి కార్యకర్త కూడా పార్టీకి బలమే అన్న నమ్మకంతో అందరికీ విడతలవారీగా న్యాయం జరుగుతుందని అన్నారు. వచ్చే ఏడాదిలో కార్యకర్తలకు మరింత ప్రాధాన్యత కల్పిస్తూ, పార్టీని ఇంకా బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుతామని తెలియజేశారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు పంపిణీలో సయ్యద్ నిజాం

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్ టి ఆర్ భరోసా ఫెన్షన్ల బాపట్ల నియోజకవర్గ స్థానిక శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు అధికారులతో కలిసి లబ్ధి దారులకు స్వయంగా దగ్గర ఉండి పెన్షన్ పంపిణీ చేస్తున్న టీడీపీ యువ నాయకులు, బాపట్ల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు సయ్యద్ నిజాం. కార్యక్రమం లో సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపు , అందు కు సహకారిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సహకారం రాష్ట్ర భవిష్యత్తు నే మార్చేస్తుంద న్నారు. ఒకరోజు ముందు గానే పెన్షన్ పంపిణీ చేయడం వలన అవ్వ తాతల మొఖంలో చిరునవ్వులు చూస్తున్నా మని, ఇంత గొప్ప కార్యక్రమం లో పాల్గొనడం చాలా సం తోషకరంగా ఉంది అని, బాపట్ల నియోజకవర్గ స్థానిక శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ నేతృత్వంలో స్వచ్ఛ దంగా మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.

## ప్రశాంతమైన వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలి




బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాలమేరకు బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు సూచనలమేరకు బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని లోని వివిధ ప్రాంతాలలో ఉన్న ప్రజలు న్యూయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఇతరులకు ఇబ్బందులు కలగకుండా 2025 ముగింపు పలికి 2026 స్వాగతం పలకాలని బాపట్ల పట్టణ సీఐ రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. యువకులు మద్యం సేవించి వాహనాలు నడిపిన సైలెన్సర్లతో ధ్వని శబ్దాలు చేసిన కఠిన చర్యలు తప్పవు సౌండ్ బాక్సులతో శబ్దాలు చేయరాదు యువత మద్యం మత్తులో గోవవలు, అల్లర్లకు పాల్పడితే ఉపేక్షించేది లేదు యువకులు అర్ధరాత్రిలో త్రిబుల్ రైడింగ్ చేసిన రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతున్న చర్యలు తప్పవు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగరాదుఅతివేగం రాష్ డ్రైవింగ్ చేయరాదు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు, శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ చేయరాదు.



## మహిళా రైతు సంవత్సరం

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ రంగానికి వెన్నుదన్నుగా నిలుస్తున్నవారు మహిళలే. ప్రపంచ ఆహార ఉత్పత్తిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. దాదాపు 50 శాతం ఆహార ఉత్పత్తికి వారే బాధ్యులు. వ్యవసాయ రంగంలో నిమగ్నమైన జనాభాలో 41 శాతం మంది మహిళలుగా ఉన్నారు. భారతదేశంలో పనిచేస్తున్న మహిళల్లో 80 శాతం మంది వ్యవసాయ రంగంలోనే ఉన్నారు. వ్యవసాయ రంగంలో ఇంతమంది స్త్రీలు భాగస్వామ్యం కలిగి ఉన్నా, 8 శాతం వ్యవసాయ భూములకే స్త్రీలు యాజమాన్యపు హక్కును కలిగి ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ భూములు కలిగి ఉన్న వారిలో కేవలం 14 శాతం మందే మహిళలు. మిగిలిన 86 శాతం మంది పురుషులు.వ్యవసాయ రంగంలో మహిళల పాత్రను చాటి చెప్పడానికి ఐక్యరాజ్యసమితి 2026వ సంవత్సరాన్ని ' అంతర్జాతీయ మహిళా రైతు సంవత్సరం' గా ప్రకటించింది. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం స్ బేగ్, ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, అధ్యాపకులు డా.వినోద, అరుణ కుమారి, పద్మ,నాగలక్ష్మి,దాక్షిణ్య భావన, వెంకటేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్,ఎఐవైఎఫ్, నాయకులపై రౌడీషీట్‌ను ఎత్తివేయాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: పేద విద్యార్థులకు ఉచిత విద్యను దూరం చేస్తుంటే ప్రశ్నించకు డదా దానికి రౌడీషీట్ ఓపెన్ చేస్తారా దీనికి తగిలిన మూల్యం కూటమి ప్రభుత్వం చెల్లించుకోవాల్సి వస్తుంది అని సిపిఐ జిల్లా అధ్యక్షులు సింగర్ కొండ హెచ్చరించారు. విద్యార్థుల పక్షాన నిరంతరం AISF- AIYF జండాలు చేతబట్టి వాటి పరిష్కారమా అయ్యేంతవరకు కూటమి ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తూనే ఉంటాం. సమ సమాజ స్థాపన కోసం , సమానత్వం కోసం, ప్రతి ఒక్కరికి ఉచిత విద్య వైద్యం అందాలని నిరంతరం పోరాటం కొనసాగిస్తూనే ఉంటాం. మీరు ఎన్ని కేసులు పెట్టినా,జైలు కోడలు మధ్యన కూర్చోబెట్టిన... మా పోరాటం ఆగదు... మీరు ఆపలేరు... మీకు చేతనైతే ... విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ఈ కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది.నారా లోకేష్ విద్యాశాఖ మంత్రి మీరు నిజంగానే విద్యారంగంలో సమస్యలు లేకుండా చూసుకుంటే విద్యార్థి సంఘాలు ఎందుకు మీ ప్రభుత్వంపై పోరాటాలు చేయవలసిన అవసరం లేదు కదా.

## ఘనంగా కోటేశ్వరరావు జన్మదిన వేడుకలు



బాపట్ల, మేజర్‌న్యూస్:బహుజన సమాజ్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు, ప్రజా ఉద్యమకారుడు, సమాచార హక్కు చట్టం పై పని చేసే నిరంతర కార్యకర్త, హేతువాది, సేవా తత్వం కలిగిన కాగిత కోటేశ్వరరావు జన్మదిన వేడుకలు పట్టణంలోని అంబేద్కర్ భవన్లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పలువురు ప్రభుత్వ అధికారులు, విలేకరులు, అభిమానులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## రైతులకు అవగాహన కల్పించేందుకు విజ్ఞాన యాత్ర



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బోరమాదిగపల్లి, ఏలేటిపాలెం గ్రామాలకు చెందిన రైతులకు వరిలో రకాలు, మినుము, పెసర రకాలతోపాటు పశువులు, కోళ్ళ పెంపకంపై అవగాహన కల్పించేందుకు కృష్ణా జిల్లా, ఘంటసాలలోని కృషి విజ్ఞాన కేంద్రానికి తీసుకువెళ్ళారు. బుధవారం గుంటూరు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) వారి ఆధ్వర్యంలో విజ్ఞాన యాత్రలో భాగంగా వ్యవసాయ శాఖతోపాటు గృహ విజ్ఞానం, ఉద్యాన, పశు సంవర్ధక శాఖల్లో పరిశోధనలు చేశారు. కార్యక్రమంలో పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ డి. సుధారాణి, డాక్టర్ కె. రేవతి, డాక్టర్ ఎం. వెంకటలక్ష్మి, డాక్టర్ బి. నవీన్, జి. కృష్ణవేణి (హోం సైన్స్), జె. యశ్వంత్ (మత్స్యశాఖ), రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ. లక్ష్మి, నగరం, రేపల్లె, చెరుకుపల్లి మండల వ్యవసాయాధికారులు వి. రమేష్‌బాబు, ఎ. మహేష్, ఎండి ఫరూక్, వ్యవసాయ విస్తరణా ధికారులు, రైతులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం ఇస్లాంపేట లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ అందజేసిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు.ఈ సందరరేగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు జనవరి 1వ తేదీ నూతన సంవత్సరం కావడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు ముందు 31వ తేదీన పెన్షన్లు పంపిణీ కార్యక్రమం,అధికార యంత్రంగంతో కలిసి గ్రామాలలో పట్టణాలలో వార్డులలో వార్డు ప్రెసిడెంట్లు పంచాయతీలలో పంచాయతీ ప్రెసిడెంట్లు ఇంటింటికి తిరిగి పెన్షన్లు అధికార యంత్రాంగం తో కలిసి పంపిణీ చేస్తున్నారని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు సాంబిరెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, బాపట్ల టౌన్ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్ కుమార్ బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు విన్న కోట సురేష్ కారుమూరి ఆంజనేష్ బీమా కోటేశ్వరరావు వార్డు ప్రెసిడెంట్లు, తెలుగుదేశం,జనసేన,బీజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పెన్షన్ తో అవ్వాతాతల ముఖాల్లో ఆనందం

నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సిరిపూడి శివారు పరిశావారిపాలెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ బుధవారం పంపిణీ చేశారు. ప్రతి నెలా ప్రభుత్వం అందజేసే పెన్షన్ సొమ్ము అందుకున్న అవ్వాతాతల ముఖాలు ఆనందంతో ఉండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు చింతల సుబ్బారావు, జడ్‌పీటీసీ సభ్యురాలు మాన్యం నాగమణి, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గుర్రం మురహరి, ఎంపీడీఓ బొర్రా శ్రీనివాసరావు, సమ్మెట శ్రీహరి, గుడారంకయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పంచాయతీలో పారిశుధ్య కార్మికులు కీలకం

రేపల్లె , మేజర్‌న్యూస్: పంచాయతీని సుందరంగా మార్చటానికి పారిశుధ్య కార్మికులు చేస్తున్న కృషి అభినందనీయం అని పేటేరు గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి అన్నారు. బుధవారం పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ వారికి స్వీట్ బాక్సులను అందజేశారు. ప్రతి ఒక్కరూ మన పరిసరాలను నిత్యం పర్యవేక్షిస్తూ పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికుల పట్ల ప్రేమానురాగం కలిగి ఉండాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ వసుమతి కుమారుడు యువ నాయకులు కనపర్తి రవికిరణ్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## భూహక్కు పత్రాలు పంపిణీ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండలం లో గతంలో రీ సర్వే జరిగిన గ్రామాల్లో భూ హక్కు పత్రాలు గొనసపూడి, చింతగుంపల్లి మరియు కడవరకుదురు గ్రామాల్లో ఈనెల 3వ తేదీ నుండి 7వ తేది వరకు భూహక్కు పత్రాలు పంపిణీ చేయనున్నట్లు తహశీల్ధారు ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. 3వ తేదిన గొనసపూడి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, 4వ తేది చింతగుంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, 7వ తేది కడవకుదురు గ్రామ పంచాయతీ లలో ఉదయం 11.00 గం లనుండి పంపిణీ చేయబడుతుందన్నారు. సంబంధిత రైతులు అందరు హాజరై భూ హక్కు పత్రాలు తీసుకొనవలసినదిగా తహసీల్దారు కోరారు.

# విజ్ఞాన యాత్రలో భాగంగా విజ్ఞాన కేంద్రం సందర్శనం



రేపల్లె, మేజర్‌న్యూస్: రైతులు సస్య రక్షణ లో కేవలం రసాయన లు మాత్రమే కాకుండా జీవ శిలింద్ర నాశనులు అయిన ట్రైకో డెర్మా విరిడి వంటివి వాడుకోవాలని క ృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కే సుధారాణి సూచించారు బుధవారం మండలంలోని రైతు సోదరులను వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మ వారి సౌజన్యంతో ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రమునకు విజ్ఞాన యాత్రలో భాగంగా రైతులను అక్కడ తీసుకెళ్లి పంటల సాగు పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ మాట్లాడుతూ శాస్త్రియ నామం లేని మందులు రైతులు వాడుకో రాదు అన్నారు. సహాయ వ్యవసాయ సంచాలకులు రేపల్లె ఏ. లక్ష్మీ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ అధికారులు సూచన మేరకు విత్తనాలను వాడాలని అధికంగా ఎరువులు వాడటం వల్ల నేల భూసారం తగ్గుతుందని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి అవ్వారు మహేష్ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం మండలం లో ఎక్కువ గా అపరాలు సాగు చేయటం జరుగుతుంది, అందుకు గాను రెండవ పంటలో రైతులు మేలైన విత్తనాలు నుండి సస్య రక్షణ, సమగ్ర పోషణ వరకు పాటించవలసిన పద్ధతులను తెలియపరచటం కొరకు ఈ యాత్ర రైతులకు ఆత్మ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.సస్య రక్షణ యం వెంకట లక్ష్మి క ృషి విజ్ఞాన కేంద్రంలో లో సాగు చేస్తున్న వివిధ విత్తన రకాలు అయిన ఎల్ బి జి 787,జి బి జి-190,జి బి జీ-164, ఎల్ బి జి-884, ఎల్ బి జి-932 విత్తనాల క్షేత్రాలు చూపించి వాటి లక్షణాలు దిగుబడి, తెగుళ్లను తట్టుకొనే వాటిని వివరించారు.సస్య రక్షణ శాస్త్రవేత్త రేవతి జీవ రసాయనల ల్యాబ్ గురించి వాటి పని తనం గురించి వివరించారు.డాక్టర్ నవీన్ షేడ్ నెట్ లో సాగు చేస్తున్న ఉద్యాన పంటల నారు సాగు వాటి లభ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో యం పి ఈ ఒ ప్రసాద్ వ్యవసాయ సహాయకులు, గ్రామ రైతులు కె.వి.కె రీసెర్చ్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హేతువాద మానవవాద ఉద్యమ పునాదిగా చార్వాక కృషి




ఇంకొల్లు, మేజర్‌న్యూస్: హేతు వాద మానవవాద ఉద్యమానికి పునాదివంటి చార్వాక పత్రికను నడిపేందుకు తోటకూర వెంకటేశ్వర్లు తమ జీవితాన్ని త్యాగం చేశారని చిలకలూరిపేట సి.ఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ తోటకూర వెంకటనారాయణ కొనియాడారు. ఇంకొల్లు రావిపూడి వెంకటాద్రి మీటింగ్ హాల్‌లో జరిగిన చార్వాక వెంకటేశ్వర్లు సంతాప సభలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర్లు క్రమశిక్షణతో, నిబద్ధతతో తన జీవితాన్ని కడవరకు కొనసాగించారని గుర్తు చేశారు. వెంకటేశ్వర్లులాగా మనుషులలో మార్పువస్తే సమాజం అభివ ృద్ధి సాధిస్తుందని సభకు అధ్యక్షత వహించిన భారత హేతువాద సంఘం ప్రధాన కార్యదర్శి మేడూరి సత్యనారాయణ అన్నారు. చార్వాక పత్రికలో రావిపూడి వెంకటాద్రి తదితర ప్రముఖుల వ్యాసాలు ఆనాడే ప్రచురించి పాఠకులలో హేతువాద చైతన్యాన్ని రగిలించారని భారత హేతువాద సంఘం కోశాధికారి షేక్ బాబు గుర్తు చేశారు. చార్వాక పత్రిక ఆధ్వర్యంలో విజయవాడలో 1970 సంవత్సరంలో హేతువాద అధ్యయన శిబిరాలను నిర్వహించారని ఏ.పి. హేతువాద సంఘ ప్రధాన కార్యదర్శి షేక్ దరియావలి అన్నారు. అనంతరం తోటకూర వెంకటేశ్వర్లు మ ృతికి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో భారత హేతువాద సంఘం ఛైర్మన్ కుర్రా హనుమంతరావు, రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ కోశాధికారి నల్లమోతు రాధాకృష్ణ, ఉపాధ్యాయిని అనిత, ముద్దన బాబూరావు, అబ్రహం లింకన్, పెంట్యాల రాజా, కాకి రాజశేఖర్, సంగీతరావు తదితరులు పాల్గొన్నారు.



## తెల్లగట్ల గ్రామంలో పింఛన్లు పంపిణీ

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని తెల్లగట్ల గ్రామంలో బుధవారం ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ పెన్షన్లను పొందారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు కందుల వెంకటయ్య, మండల కన్వీనర్ పోట్ల గోవింద్, ఎంపిడిఓ మరియదాసు, గ్రామ వార్డు సచివాలయ డిప్యూటీ ఎంపిడిఓ చక్రవర్తి, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ కేశనపల్లి బక్కయ్య, పిడిఓ, వెల్ఫేర్ అసిస్టెంట్‌తో పాటు లబ్ధిదారులు పలువురు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల వల్ల అనేక అనర్ధాలు



రేపల్లె, మేజర్‌న్యూస్: విద్యార్థినులకు బాల్య వివాహాలు చేయడం వల్ల అనేక అనర్ధలకు దారి తీస్తాయని సిడిపిఓ మారుపూడి సుచిత్ర సూచించారు. బుధవారం స్థానిక ఎస్.ఎస్ మునిసిపల్ హై స్కూల్‌లో బాల్ వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సుచిత్ర మాట్లాడుతూ బాలల హక్కులను పరిరక్షించడం బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా బాల్ వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని తెలిపారు. చిన్న వయసులో పెళ్లి జరిగితే పిల్లలు తమ చదువు మధ్యలోనే నిలిపివేయాల్సి వస్తుందని, బాలికలకు ఆరోగ్య సమస్యలు తీవ్రమయ్యే ప్రమాదం ఉందని వివరి ంచారు.అలాగే బాల్య వివాహాలు చట్టపరంగా నేరమని, బాల్య వివాహం జరిపిన వారు, సహకరించిన వారి తల్లిదండ్రులపై చట్ట ప్రకారం కఠిన శిక్షలు జరిమానాలు విధించబ డతాయని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్సి. హిమబిందు, ఇం చార్జి ప్రధానోపాధ్యాయులు కే పుల్లారావు ఉపాధ్యాయులు సత్యనారాయణ క ృషా?రావు పిఈటి శివ కోటేశ్వరరావు హిందీ టీచర్ సరిత, అంగన్వాడీ కార్యకర్తలు హెల్డా, స్వప్న, అనిత, వరలక్ష్మి, ప్రసన్న, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

బాపట్ల, మేజర్‌న్యూస్: అగ్ని ప్రమాద బాధితులను ప్రతి ఒక్కరు ఆదుకోవాలని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. బాపట్ల మండలం బర్తిపూడి గ్రామం కు చెందిన తలకుర్తి ప్రభుదాస్ పూరిల్లు అగ్నిప్రమాదం సంభవించి సర్వస్వం కోల్పోయిన అగ్ని ప్రమాద బాధితుల ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు బీమా కోటేశ్వరరావు మాట్లాడుతూ అగ్నిప్రమాదం సంభవించి పూర్తిగా ఇల్లు కాలిపోయి సర్వస్వం కోల్పోయిన బాధితులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఆదుకోవడం బాధితులకు కొండంత అండగా నిలుస్తుంది అన్నారు. ఈ బాధితులను మరికొందరు ముందుకు వచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ ఆర్గనైజేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సభ్యులందరూ సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావడం సంతోషనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, సంయుక్త కార్యదర్శి బొగ్గవరపు శివ, కోశాధికారి జోగి సువర?రాజు, బండ్రెడ్డి అంకమ్మరావు, విన్నకోట శ్రీనివాసరావు, పెద్దమళ్ళు శ్రీకాంత్, నూతి శ్రీను, కొత్త మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపిఎన్జీవోఎస్ యూనిట్ క్యాలెండర్ ఆవిష్కరణ



రేపల్లె, మేజర్‌న్యూస్: ఏపీ ఎన్జీవోస్ రేపల్లె తాలూకా యూనిట్ నూతన క్యాలెండర్ ను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ బుధవారం స్థానిక కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంఘం అధ్యక్షులు కే అంకమ్మరావు అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ పృథ్వి గణేష్ కార్యదర్శి కె ఎస్ వి గంగాధరరావు ట్రెజరర్ ఎస్ శ్రావణ్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ చైతన్య తేజ కే సుమంత్ ఎం ఎల్ ఐ ఆర్ జాయింట్ సెక్రటరీలు ఎం సోమేశ్వరరావు జి శ్రీనివాసరావు ఎస్ వెంకటేశ్వరరావు డి సి మెంబర్లు వి పవన్ కుమార్, పి పాండురంగారావు మహిళా వింగ్ అధ్యక్షులు టి ఝాన్సీ, కన్వీనర్ అన్నపూర్ణ వైస్ చైర్మన్ ఎస్ వనిత తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పాలిటెక్నిక్ క్రీడల్లో సెయింట్ ఆన్స్ విద్యార్థుల విజయం



వేటపాలెం, మేజర్‌న్యూస్ : జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాలకు చెందిన పాలిటెక్నిక్ విద్యార్థులు ఒవర్‌ఆల్ చాంపియన్‌షిప్‌ను సాధించారు. ఈ విషయాన్ని కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ యస్. లక్ష్మణరావు సంయుక్తంగా ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇటీవల ఒంగో లులోని దామచర్ల ఆంజనేయులు గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థులు పాల్గొని వివిధ విభాగాల్లో విన్నర్స్, రన్నర్స్‌గా గెలిచి ఒవర్‌ఆల్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా. యస్.వి.డి. అనిల్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల క్రమశిక్షణ, కృషి, క్రీడాస్ఫూర్తి ఈ విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. వాలిబాల్, చెస్, షటిల్ బాడ్మింటన్ సింగిల్స్, డబుల్స్ పోటీల్లో విన్నర్స్‌గా, కబాడి పోటీల్లో రన్నర్స్‌గా నిలిచి ఒవర్‌ఆల్ చాంపియన్‌షిప్‌ను సాధించినట్లు కళాశాల డైరెక్టర్ (డిప్లమా) డా. కె. విజయ భాస్కర రెడ్డి తెలి పారు. ఈ ఘన విజయాన్ని సాధించిన డిప్లమా విద్యార్థుల ను కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు, డా. సి. సుబ్బారావు (డైరెక్టర్, అక్రిడిటేషన్స్), ఆర్.వి. రమణ మూర్తి (మేనేజర్, అడ్మినిస్ట్రేషన్), వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, అలాగే విద్యార్థులు హర్షాతిరేకాలతో అభినందనలు తెలిపారు.

## ముస్లిం మైనార్టీ కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ





రేపల్లె, మేజర్‌న్యూస్: ముస్లిం మైనార్టీల కమిటీ హాల్ నిర్మాణానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యపసాద్ ప్రత్యేక చొరవ చూపించి నిధులు కేటాయించారని ఆయన సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు బుధవారం పెద్ద మసీద్ సెంటర్ నందు ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కడప అమీన్ పీర్ దర్గా 10 వ పీఠాధిపతి హాజరత్ ఖ్వాజా సయ్యద్ షా అమీనుల్లా మొహమ్మద్ మోహమ్మదుల్ హుస్సేని చిష్టిఉల్ ఖాదరి జన్మదిన సందర్భంగా వారి శిష్య బృందం ఆధ్వర్యంలో రేపల్లె లోని బురానుద్దీన్ బాబా దర్గా నందు మెగా రక్తదాన శిబిరాన్ని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ ప్రారంభించారు. ముందుగా దర్గా నంద ఏర్పాటు చేసిన కేక్ ని కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం లో సుమారు 65 మంది రక్తదాతలు పాల్గొన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి అనగాని అభినందనలు తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు వసంతం వీర రాఘవయ్య మాట్లాడుతూ గత 11 సంవత్సరాల నుండి బాబా శిష్య బృందం రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉందని వీరిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని అన్నారు. అనం తరం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు శివప్రసాద్ అందించారు. ఈ కార్యక్రమంలో షేక్ ఆరిఫా సాదిక్ బేగ్ ఆరిఫ్ బేగ్ వార్డ్ కౌన్సిలర్లు షేక్ జమీర్ డొక్కు బుజ్జి రేపల్లె పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు నాగూర్ ముస్లిం పెద్దలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌కు ఎమ్మార్పీఎస్ సత్కారం



చీరాల మేజర్ న్యూస్: చీరాల మున్సిపల్ కమిషనర్‌గా నియమితులైన కూరపాటి డేనియల్ జోసెఫ్‌ను ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు డా. మున్నంగి నాగరాజు మాదిగ బుధవారం ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డా. నాగరాజు మాదిగ మాట్లాడుతూ ప్రజాసేవ పట్ల నిబద్ధతతో చీరాల పట్టణ అభివృద్ధికి కమిషనర్ సమర్థంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా MSP బుడంగుంట్ల లక్ష్మీనరసయ్యమాదిగ MRPS బాపట్ల జిల్లా అధ్యక్షుడు దుడ్డు వందనం MEF బాపట్ల జిల్లా అధ్యక్షుడు వంగేవరపు రమేష్ మాదిగ MEF పట్టణ అధ్యక్షుడు ముంగర రాజా, MEF సీనియర్ నాయకులు రెబ్బవరపు అశోక్, వలేరు భాను, భరత్, జిలకర రమేష్‌లతో పాటు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు చుండూరు రమేష్, వీరమల్లు కోటేశ్వర రావు, చదలవాడ మాధవ్, తేళ్ల రాంబాబు, నూనె పాపయ్య, సంధిపోగు అప్పారావు తదిత రులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సంబరాలు జరుపుకున్న కరేడు గ్రామస్తులు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో కలిపిన సందర్భంగా కరేడు గ్రామంలో ప్రజలు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకుని గ్రామంలో బుధవారం సంబరాలు జరుపుకున్నారు. 140 కిలోమీటర్ల దూరం ఉన్న నెల్లూరు జిల్లాలో కలిసిన సందర్భంగా ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురి అయ్యా మని ప్రజలు ఎన్నో ఉద్యమాలు, గత ఎన్నికల సందర్భంగా నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నియో జకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలుపుతానని ప్రకటించిన సందర్భంగా నేటికీ కల నెరవేరిందని శ్రీనివాసులు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం 95 శాతం పూర్తి చేసినట్టు ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పేర్కొన్నారు బుధవారం మండల పరిధిలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం 15 సచివాల పరిధిలో ఉన్న గ్రామాలలో చేపట్టారు. ఈ పెన్షన్ పంపిణీ సచివాలయ సిబ్బందిచే చేపట్టడం జరుగుతుందన్నారు. మిగిలిన పెన్షన్ దారులకు రెండవ తేదీన పెన్షన్ పంపిణీ చేస్తారని ఎంపీడీవో తెలిపారు.



## పింఛన్లు వంద శాతం పంపిణీ చేసిన వారికి కమిషనర్ సన్మానం

బాపట్ల్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలో బుధవారం జరుగుతున్న పింఛన్ బట్వాడా కార్యక్రమము నందు ఉదయము 9.00 గంటలకు 100% పెన్షన్ లు పంపిణి పూర్తి చేసిన వార్డు సెక్రటరీలను కమీషనర్ ఛాంబర్ నందు, కమిషనర్ జి.రఘునాథ రెడ్డి, రెవెన్యూ అధికారి, ఇంచార్జ్ మేనేజర్ అబ్దుల్ జబ్బార్ వారు దుశాలువాతో సన్మానించడము జరిగినది.



## పెన్షన్లు పంపిణీలో టిడిపి నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణం11వార్డ్‌లో కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెంషన్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు ఒకరోజు ముందుగానే11 వ వార్డు కౌన్సిలర్ లోక్కు రమేష్ బ్రిటన్ రోడ్డు నందు స్థానిక టిడిపి నాయకులు ఎలిశెట్టి వెంకటప్ప మరియు సాగనబోయిన కాలి రమేష్ లు సచివాలయం సిబ్బందిశానిటేషన్ శ్రీనివాస్, వెల్ఫేర్ శివ కుమార్‌లతో కలిసి లబ్ధిదారులకు పెంక్షన్ల పంపిణీ చేశాంరు. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి గురించి వార్డు ప్రజలకు తెలియచేశారు.



## స్వర్ణ జడ్పీ హైస్కూలు విద్యార్థులకు అవగాహన

కారంచేడు మేజర్‌న్యూస్: కారంచేడు మండలం స్వర్ణ జడ్పీ హైస్కూల్ నందు ఎస్సై ఖాదర్ భాష ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే హాని, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, చిన్నతనం నుంచే మంచి అలవాట్లతో విద్యతోపాటు క్రీడలలో రాణించాలని బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## చార్జిషీట్ దాఖలు చేయాలి

నగరం, మేజర్‌న్యూస్: ఒంగోలు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కె. విజయ, అసిస్టెంట్ సూపరింటెండెంట్ జనార్ధన్‌రావులు బుధవారం స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్‌లో రికార్డులు పరిశీలించి, పెండింగ్ ఇన్వెస్టిగేషన్, పెండింగ్ ట్రయల్ కేసులను విచారించి చార్జిషీట్ దాఖలు చేయాలని సిఐ మార్టూరి శ్రీరామ్‌ప్రసాద్‌ను ఆదేశించారు. పండుగ సీజన్ అయినందున స్టేషన్ పరిధిలో ఎక్కడా ఎక్సైజ్ నేరాలు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.

## రీ సర్వే గ్రామాల్లో భూ హక్కు పత్రాల పంపిణీ



చిన్నగంజాం మేజర్ న్యూస్: చిన్నగంజాం మండలంలో గతంలో రీ సర్వే పూర్తైన గ్రామాల్లో భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తాసిల్దార్ జె. ప్రభాకర్ రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గొనసపూడి, చింతగుంపల్లి, కడవరకుదురు గ్రామాలకు సంబంధించిన భూ హక్కు పత్రాలను జనవరి నెలలో పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. జనవరి 3వ తేదీన గొనసపూడి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, జనవరి 4వ తేదీన చింతగుంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, జనవరి 7వ తేదీన కడవరకుదురు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 11.00 గంటల నుంచి భూ హక్కు పత్రాల పంపిణీ జరుగుతుందని తెలిపారు. కావున సంబంధిత గ్రామాలకు చెందిన రైతులు అందరూ నిర్ణీత తేదీల్లో సమయానికి హాజరై తమ భూ హక్కు పత్రాలను స్వీకరించాలని తాసిల్దార్ ప్రభాకర్ రావు కోరారు.

## ప్రజలకు నూతన సంవత్సరం వెలుగులు నింపాలి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల ప్రజలందరికీ ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చీకటి వెంకటసుబ్బయ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం వెలుగులు నింపాలని మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సంతోషంగా జీవించాలని మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల ప్రజలకు అధికారులకు నాయకులకు అభిమానులకు ప్రతిఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు సిఎస్ పురం పంచాయతీ వార్డుమెంబర్, మండల టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు అన్నారు. ఈసందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ కొత్తసంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ప్రశాంతంగా ఉండాలని పాడిపంటలు కలిగి ఆర్థికంగా అన్నివిధాలా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలని కోరుకుంటూ ప్రజలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## 100 కోట్ల ఆదాయం లక్ష్యంగా పని చేస్తున్నాం

- ఒఎంసి కమిషనర్ వెంకటేశ్వరరావు వెల్లడి -



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బిపిఎస్), లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్) ద్వారా ఒంగోలు నగరపాలక సంస్థకు రూ.100కోట్ల ఆదాయన్ని సమకూర్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం అని కమిషనర్ కె వెంకటేశ్వరరావు తెలిపారు. నగరంలోని లైసెన్స్‌డ్ ఇంజినీర్లతో బుధవారం ఆయన తన ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. బిపిఎస్,ఎల్ఆర్ఎస్‌ల కోసం ఇప్పటి వరకు నగరపాలక సంస్థకు సుమారు 400 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మరో 2500 దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. వచ్చిన దరఖాస్తులను లైసెన్స్‌డ్ ఇంజినీర్లు ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు బదిలీ చేసి క్లియర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. బిపిఎస్ ద్వారా రూ.80కోట్లు, ఎల్ఆర్ఎస్ ద్వారా మరో రూ.20కోట్లు నగరపాలక సంస్థకు ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. మంచి అవకాశంలో అందరూ పాలు పంచుకొని, నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తు గడువు ముగుస్తున్నందున ఎల్ఆర్ఎస్ మీద అందరూ దృష్టి పెట్టాలని కోరారు. లైసెన్స్‌డ్ ఇంజినీర్లు, టౌన్‌ప్లానింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఈరెండు స్కీంలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. బిపిఎస్ కింద వచ్చిన అప్లికేషన్‌లు నిబంధనల ప్రకారం పరిశీలించి ఆమోదించడం జరుగుతోందన్నారు. సమావేశంలో టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ బాబురావు, లైసెన్స్‌డ్ ఇంజినీర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు: కదిరి



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజక వర్గం ప్రజలకు మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ వైసిపి పరిశీలకులు కదిరి బాబురావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం మన అందరి కుటుంబాల్లో వెలుగులు నింపాలని, ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లి విరియా లని ప్రజలంతా సామరస్యం, సమానత్వం, సోదరభావంతో కలిసిమెలిసి జీవనం సాగించాలని మనసారా కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ముప్పవరంలో పింఛన్ పంపిణీ



పంగులూరు, మేజర్‌న్యూస్: దేశంలోనే అత్యధికంగా సామాజిక పింఛన్లను కూటమి ప్రభుత్వం అందజేస్తుందని మాజీ జెడ్పిటిసి మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు అన్నారు. మండలంలోని ముప్పవరం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో బుధవారం ఇంటింటికి తిరిగి పింఛన్ల పంపిణీ చేశారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, అద్దంకి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు అద్దేపల్లి యోహాను, గ్రామ పార్టీ అధ్యక్షులు వేల్పుల మరియదాసు, బూత్ కన్వీనర్ ఆర్ గరిమిడి రాఘవ, తల్లపునేని రజినేష్ , తిరుమలశెట్టి వీరాంజనేయులు వేల్పుల యోహాను గ్రామ టీడీపీ & జనసేన పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తొలిరోజే 92.35 శాతం పింఛన్లు పంపిణీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని 17 సచివాలయ పరిధిలో 5997 మంది పెన్షన్ దారులకు పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉండగా తొలిరోజే 5538 మందికి పెన్షన్లు పంపిణీ చేసి 92.35 శాతం పూర్తయినట్లు, పెన్షన్ల పంపిణీలో జిల్లాస్థాయిలో 8వ స్థానంలో చీమకుర్తి మండలం నిలిచిందని ఎంపీడీవో రాఘవేంద్ర తెలిపారు. 17 సచివాలయాల పరిధిలో 459 మందికి పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. బండ్లమూడి సచివాలయ పరిధిలో 14 మందికి, బూదవాడలో 21 మందికి, చండ్రపాడులో 40మందికి, చినరావిపాడు లో 22 మందికి, దేవరపాలెం లో 20 మందికి, గాడిపర్తివారి పాలెం లో 22 మందికి, గోనుగుంటలో 44 మందికి, ఇలపావులూరులో 20 మందికి, కె.వి పాలెంలో 25 మందికి, మంచికలపాడులో 20 మందికి, నిప్పట్లపాడులో 17మందికి, పినాయుడుపాలెంలో 25 మందికి, పల్లామల్లిలో 45 మందికి, పులికొండలో 28 మందికి, ఆర్ ఎల్ పురం లో 29 మందికి, రామచంద్రాపురంలో 42 మందికి, తొర్రగుడిపాడు సచివాలయ పరిధిలో 25 మందికి పెన్షన్లుపంపిణీ చేయాల్సి ఉందని ఎంపీడీవో తెలియజేశారు.

# విద్యార్థులకు ఉచితంగా 6 వేల సైకిళ్లు పంపిణీ

**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**లోకేష్ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యా విధానం**

**సమాజంలో అంతరాలు తగ్గించేందుకే పి-4**




పంగులూరు, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని , విద్యార్థుల ఇబ్బందులు తొలగించడానికి ఉచితంగా సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మండలంలోని నూజెళ్లపల్లిలో ఎంపీపీ పాఠశాల, 19 సైకిళ్ళు ,అలవలపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ లోని 130 మంది విద్యార్థినీ, విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి బుధవారం ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్టిక్ మొయినాబాద్ , ప్రీమియర్ ఎనర్జీస్ వారు 590 సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్దంకి పరిధిలో ఇప్పటికే సుమారు 6 వేల మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను అందించినట్లు వెల్లడించారు. అవకాశాలను వినియోగించుకుని పోటీగా చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన విద్యార్థులను దీవించారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ నాయకత్వంలో ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నడుపుతున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వానికి భిన్నంగా కూటమిలో ప్రభుత్వ విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు మంచి పుస్తకాలు, బ్యాగు, అందించామన్నారు. అదే విధంగా పాఠశాలల్లోనూ విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రీమియర్ ఎనర్జీ అధినేత కార్తీక్, అసిస్టు డైరెక్టర్ జాష్టి రంగారావు, మండల ప్రత్యేక అధికారి ఏం అనంతరాజు, తహసిల్దార్ సింగారావు, ఎంపీడీవో స్వరూప రాణి, ఎంఈఓ లు నాగభూషణం వీరాంజనేయులు, రోటరీ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ బత్తుల వీరనారాయణ, రాయిని రామారావు, మండల నాయకులు రావూరి రమేష్, కుక్క పల్లి ఏడుకొండలు, వైస్ ఎంపీపీ యర్రం శ్రీనివాసరెడ్డి, చింతల సహదేవుడు, మద్దినేని కృష్ణ చైతన్య, గొట్టిపాటి కాజా స్వామి, వలి, చిలుకూరి వీరరాఘవయ్య, పోతిన ప్రసాదు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో ప్రజలంతా సంతోషం : ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా ప్రతి నెలా కచ్చితంగా ఎన్టీఆర్ భరోసా క్రింద సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేటున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు .బుధవారం కనిగిరి మున్సిపాలిటీ 5 వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తున్నట్లు చెప్పారు .తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది చదువుకుంటున్న వారందరికి తల్లుల ఖాతాల్లో నగదు జమచేయడం జరిగిందన్నారు .దీపం పథకం క్రింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు .శ్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ,అన్నదాత సుఖీభవ ,పెన్షన్లు పెంపు వంటివి అమలు చేయడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి శ్రీధర్ ,పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ,షేక్ అహ్మద్ ,తమ్మినేని వెంకటరెడ్డి రాచమళ్ళ శ్రీనివాసులురెడ్డి ,కె మారుతీ కుమార్ ,నీలిశెట్టి ఆంజినాయుడు ,కొట్టె నాగ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# సాయిబాలాజీనగర్‌లో తీరిన విద్యుత్ కష్టాలు



**ఎమ్మెల్యే కందుల చొరవతో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు**

పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక విశ్వనాథపురం లోని సాయి బాలాజీ నగర్ వాసులు ఎదుర్కొంటున్న లో-వోల్టేజ్ సమస్యకు పరిష్కారం లభించింది. స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద ప్రత్యేక చొరవ తీసుకుని కాలనీలో విద్యుత్ మౌలిక సదుపాయాలను మెరుగుపరిచారు.కాలనీలో విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా ఉందన్న ఫిర్యాదులపై స్పందించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆ మేరకు ఆవులూరి ఎలమంద దగ్గరుండి విద్యుత్ అధికారులతో మాట్లాడి, కాలనీకి కొత్త విద్యుత్ స్తంభాలు, నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేయించారు. బుధవారం విద్యుత్ అధికారుల సమక్షంలో వీటిని ఏర్పాటు చేసి, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ కామసాని మోహన్ రెడ్డి, లైన్మెన్లు కాశిరెడ్డి, కిషోర్, విద్యుత్ కాంట్రాక్టర్, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, మాదాలవారిపాలెం సొసైటీ డైరెక్టర్ బత్తిన ఓబయ్య , బూత్ కన్వీనర్ నారబోయిన సురేష్ తదితరులు పాల్గొన్నారు. లో-వోల్టేజ్ కారణంగా గతంలో ఎలక్ట్రానిక్ వస్తువులు పాడైపోయేవని, ఇప్పుడు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో ఆ సమస్య తీరిందని సాయి బాలాజీ నగర్ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి, పనులను పూర్తి చేయించిన ఆవులూరి ఎలమందకు మరియు టిడిపి నాయకులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



పంగులూరు, మేజర్ న్యూస్: ఉపాధ్యాయ ఉద్యమాల్లో యుటిఎఫ్ ప్రముఖ పాత్ర వహిస్తుందని ఎంఈఓ లు నాగభూషణం వీరాంజనేయులు అన్నారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2026వ సంవత్సరం సంబంధించిన డైరీని, క్యాలెండర్లు మండల విద్యాశాఖ అధికారులు కే నాగభూషణం వీరాంజనేయులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ, ఉపాధ్యాయ ఉద్యమంలో యుటిఎఫ్ పాత్ర కీలకమైందని, అనేక పోరాటాల ద్వారా ఉపాధ్యాయ హక్కులు సాధించుకోవడం జరిగిందని అన్నారు. యుటిఎఫ్ ను ఆదరించాలని, యుటిఎఫ్ ఉద్యమానికి చేయూతని ఇవ్వాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి స్వర్ణ వెంకట దుర్గ వరప్రసాద్, రావి శ్రీనివాసరావు, వేల్పుల ఏడుకొండలు, బి.సుబ్బారావు, యుటిఎఫ్ అధ్యక్షులు బి.రవిచంద్రబాబు, ప్రధానకార్యదర్శి దామా రామాంజనేయులు, వి.మధుసూదన్ రెడ్డి, ఎం.రామారావు, కె.శ్రీనివాస్ కుమార్, జిల్లా కౌన్సిలర్ ఎం రమాదేవి, ఎస్.కె బడే సాహెబ్, ఎన్. హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధి కోసం కృషి

**సూర్యప్రతినిధి, బాపట్ల**

జిల్లాలో ఉన్న షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధి కోసం ప్రభుత్వము కేటాయించి నిధులు ఆయా శాఖల పరిధిలో కేటాయించిన శాతం ప్రకారం నిధులు ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కానారేన్స్ హల్ నందు షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కాంపోనెంట్ మానిటరింగ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధి కోసం ప్రభుత్వము కేటాయించిన



నిధులు ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి ఉపయోగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రతి శాఖలలో ఎస్సీ, ఎస్టీలకు అభివృద్ధికి కేటాయించిన వ్యయానికి సంబంధించిన శాతం ఖచ్చితంగా ఖర్చు చేయాలన్నారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి కేటాయించిన లక్ష్యం మేరకు ప్రభుత్వం నుండి అందే సహాయ సహాకారా లను పూర్తిస్థాయిలో అందేలా చూడాలని సంబ ంధిత శాఖ ల అధికారుల ను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద ఎస్సి, ఎస్టీ లబ్ధిదారులకు లబ్ధి అందించేలా చర్యలు తీసుకో వాలన్నారు. 2025 – 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఎస్సీ ఎస్టీలకు అభివృద్ధికి పూర్తిస్థాయిలో నిధులు ఖర్చు చేయాలన్నారు. సమావేశంలో డిఆర్డీపి పి డి.లవన్న, సిపిఓ, ఏ.ఎస్.రాజు, మహి ళ శిశు సంక్షేమ సాధికారత అధికారణీ రాధమా దవి, సాంఘిక,గిరిజన సంక్షేమ, పశుసంవర్ధక, ఆర్డబ్ల్యూఎస్, ఏపీఎస్పీడీసీఎల్ , మైనర్ ఇరిగేషన్, హార్టికల్ , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, డ్వామా, డిఎస్ఓ డీఈఓ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్థిక భరోసా

చుండూరు (భట్టిప్రోలు), మేజర్ న్యూస్: చుండూరు మండలం పెదగాదెలవర్రు గ్రామంలో వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు బుధవారం చుండూరు మండలం,పెదగాదెలవర్రు గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందరరేగా శాసన సభ్యులు ఇంటింటికీ తిరిగి అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ అందజేస్తూ,వారి సమస్యలను తెలుసుకొని మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని,ప్రతి కుటుంబానికి సహాయహస్తంగా ప్రభుత్వం నిలుస్తోందని ఆనంద బాబు పేర్కొన్నారు.పింఛన్ అందుకున్న లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ,ఈ పథకం తమ కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా మారిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,వేమూరు నియోజకవర్గ పరిధిలోని కూటమి నాయకులు,పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలుఈ సందర్భంగా గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. వివరాలు: ఎస్ టి కాలనీలో సి సి రోడ్ల నిర్మాణానికి రూ 10 లక్షలు,నాబార్డ్ కింద మంజూరైన రహదారి పనులకు రూ 2.17 కోట్లు, (మండూరు మోపర్రు ఆర్ అండ్ బి రోడ్, మండూరు నుండి పెదగాదెలవర్రు వరకు ఆర్ ఆర్ ఆర్ ప్లాన్ (గ్రాంట్), గ్రామంలోని ఇంటర్నల్ సి సి రోడ్ల నిర్మాణానికి రూ 10 లక్షలు, గ్రామాభివృద్ధి,మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రటమంలో కోటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## 2న ఉచిత మెగా వైద్య శిబిరం

వేటపాలెం, మేజర్న్యూస్: ప్రకాశం జిల్లాలో వైద్య రంగంలో ప్రసిద్ధిగాంచిన ఒంగోలు కిమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో, చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆధ్వర్యంలో వేటపాలెంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. కైలాష్ హేచరీ, ఒంగోలు అధినేత గొల్లప్రోలు కృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు.జనవరి 2వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వేటపాలెం మండలం రామన్నపేట పంచాయితీ పరిధిలోని మండల ఎమ్మార్వో కార్యాలయ ప్రాంగణంలో ఈ శిబిరం జరుగుతుంది.ఈ శిబిరంలో ఎముకలు, కీళ్ళు, నరాలు, దంతాలు, కళ్ళు, వ్యాధులు, చర్మ వ్యాధులు, సాధారణ వ్యాధులకు ఉచిత వైద్య పరీక్షలు, నిపుణుల సలహాలు అందజేస్తారు. పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మాలకొండయ్య కోరారు. వివరాలకు సంప్రదించవలసిన వారు: రామన్నపేట గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఉమ్మిటి శంకరరావు 9542175969 సీనియర్ మార్కెటింగ్ నిర్వాహకుడు షేక్ రఫి, 8886667913 పందిళ్ళపల్లి ప్రేమ ప్రయోగశాల ప్రతినిధులు 9652966517.

## అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అమ ృతలూరు సెక్టార్ సూపర్వైజర్ నాంచారమ్మన్నారు. మంగళవారం మూల్పూరు అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహల నిర్మూలనపై సూపర్వైజర్ నాంచారమ్మ ఆధ్వర్యంలో తల్లులకు అవగాహన సదస్సు జరిగింది.ఈ కార్యక్రమంలో నాంచారమ్మ మాట్లాడుతూ పిల్లల ఎత్తులు బరువులు తీసి గుర్తించి ఏ వయసుకు ఎంత బరువు ఉండాలో తల్లిదండ్రులకు వివరించాలన్నారు. పౌష్టికాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు వివరించి వారికి అదనపు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు.అంకెలతో ఆటలు అంకెలతో పాటలు అభినయ గేయాలను చెప్పించటం మార్కెట్లో కూరగాయల కనటం వంటి తదితర అంశాలపై పిల్లలు చేసిన తల్లిదండ్రులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి.అంగన్వాడి కేంద్రంలో ఉన్న పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. బాల్య వివాహాల పట్ల జరిగే అనర్థాలు గురించి తల్లులకు అవగాహన సదస్సులు ఏర్పరిచి వివరించాలన్నారు.కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలకు శాంతి ,అంగన్వాడి హెల్పర్లు ధనమ్మ, తల్లులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో వెంకటరెడ్డి



సిఎస్పురం, మేజర్న్యూస్: రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదప్రజలకు వరం మండల పిఏసిఎస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో పింఛన్లు పంపిణీలో వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో టిడిపి కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచేలా ఒకటవతేదీ ఉదయాన్నే పింఛన్లు పంపిణీచేసి రికార్డు సృష్టించినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లె వెంకటరెడ్డి,నాయకులు షేక్ ఖాజావలి,చాంద్ బాషా, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రౌడీలు భయపడే విధంగా పోలీసు వ్యవస్థ ఉండాలి :ఎస్పీ

**సూర్య ప్రతినిధి బాపట్ల**




రౌడీ కార్యకలాపాలను సహించబో మని, ఎవరైనా పాల్పడితే చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ హెచ్చరించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ గారు తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం స్టేషన్ పరిసరాలు, రైటర్ గది, కంప్యూటర్ రూమ్, వివిధ కేసుల్లో సీజ్ చేయబడిన వాహనాలు, ఉమెన్ హెల్ప్ డెస్క్, రిసెప్షన్, స్టేషన్ ఎస్హెచ్ఓల గదులను పరిశీలించారు. అత్యవసర నంబర్లకు వచ్చిన కాల్స్కు పోలీసులు ఏ విధంగా స్పందిస్తున్నారో, కాల్ వచ్చిన తరువాత ఎంత సమయంలో సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరిస్తున్నారో వివరంగా ఆరా తీశారు. కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు, ఎస్బీ సీఐ జి.నారాయణ, బాపట్ల పట్టణ సీఐ ఆర్.రాంబాబు, పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, సిబ్బంది, వార్డ్ సచివాలయ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## పటిష్ట బందోబస్తుతో నూతన సంవత్సరం వేడుకలు



రేపల్లె, మేజర్న్యూస్: డివిజనల్ ప్రజలకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డి ఎస్ పి నూతన సంవత్సర వేడుకలను శాంతి యుతంగా, భద్రతాయుతంగా నిర్వహించేందుకు డివిజనల్ పరిధిలో పటిష్ట మైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డి.ఎస్.పి ఆవుల శ్రీని వాసరావు తెలిపారు. ఈ సందర్భంగా డివిజనల్ ప్రజ లకు ఆయన ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజే శారు. నూతన సంవత్సరం సంద ర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.



## ప్రజాసంక్షేమంలో ఆదర్శంగా కూటమి ప్రభుత్వం

సిఎస్పురం, మేజర్న్యూస్: ప్రజాసంక్షేమం,రాష్ట్రాభివ ృద్ధిలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ఆదర్శంగా నిలిచినట్లు మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు అన్నారు.బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో పలువురు లబ్ధిదారులకు పింఛన్లు నగదు అందజేశారు. ఈసందరరేగా మన్నేపల్లి శ్రీనివాసులు, పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు అందజేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా సంక్షేమప్రభుత్వంగా పేరుగాంచినట్లు అదేవిధంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని అందించి అన్నిరంగాల్లో నియోజకవర్గాన్ని అభివ ృద్ధి చేస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి శ్రీనివాసులు, ఆర్.వెంకటేశ్వర్లు, సచివాలయం సిబ్బంది, పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



## వైసిపి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలు

చీరాల, మేజర్న్యూస్: చీరాల నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు ఆశీస్సులతో, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేధావుల సంఘం అధ్యక్షుడు తేళ్ల రాంబాబు ఆధ్వర్యంలో ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ట వద్ద మహిళలు, పెద్దలు, పిల్లలతో కలిసి నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేశారు.ఈ సందరరేగా తేళ్ల రాంబాబు మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రజలందరికీ శుభఫలితాలు అందించి, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు: ఎస్టీఆర్



హనుమంతునిపాడు, మేజర్న్యూస్: మండల ప్రజలందరికీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 సంవత్సరంలో మండల ప్రజలందరూ ఆయురా టరోగ్యాలు అష్టైశ్వర్యాలతో సంతోషంగా జీవించాలని మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉపాధ్యాయవృత్తికి ఆదర్శం శివప్రసాదాచారి



సిఎస్పురం, మేజర్న్యూస్: ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పనిచేసి సమాజంలో మంచి గుర్తింపు పొంది సహచర ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచిన ఉపాధ్యాయుడు శివప్రసాదాచారి అని పలువురు అన్నారు.బుధవారం మండలంలోని పెదరాజుపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తూ ఉద్యోగవిరమణ చేసిన శివప్రసాదాచారి ఆత్మీయ సన్మానసభ జరిగినది. ఈసందరరేగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని అదేవిధంగా విధులపట్ల అంకితభావంతో బాధ్యతగా నిర్వర్తించి పనిచేసిన ప్రతి పాఠశాలలో స్థానికులు, ఉపాధ్యాయుల అభిమానాన్ని పొందిన శివప్రసాదాచారి జీవితం ఉపాధ్యాయవృత్తికి ఆదర్శన్నారు . ఈసందర్భంగా శివప్రసాదాచారి దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత శివప్రసాదాచారి దంపతులు, ఎంఇఓలు ప్రసాదరావు, ఆర్.కొం డారెడ్డి, హైస్కూలు హెచ్ యం వెంకటేశ్వర్లు, ఎపిటీఎఫ్ జిల్లాఅధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, ఎపిటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు, అభిమానులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటిస్థానం





## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

## గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం

## నూజిల్లపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

పంగులూరు, మేజర్‌న్యూస్: దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో అత్యధికంగా పెన్షన్ పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నూజల్లపల్లి విచ్చేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు నాయకులు మద్దినేని కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. మండలం నూజెళ్లపల్లిలో బుధవారం మంత్రి గొట్టిపాటి సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన ఆయన, వారి కష్ట సుఖాలు అడిగి తెలుసు కున్నారు. పేదల పెన్షన్ ను వెయ్యి పెంచడానికి వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల సమయం తీసుకుంటే సీఎం చంద్రబాబు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పెన్షన్ ను ఒకేసారి వెయ్యి రూపాయిలు పెంచారని తెలిపారు. పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి అత్యధికంగా నెలకు రూ.15,000 అందిస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సుమారు 65 లక్షల మందికి సామాజిక పెన్షన్లు ఇస్తున్న ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని స్పష్టం చేశారు. డీఎస్సీ ద్వారా 16,300 టీచర్ పోస్టులతో పాటు, 6వేల పోలీస్ ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం భర్తీ చేసి 20 లక్షల ఉద్యోగాల కల్పనలోనూ రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసిందని గుర్తు చేశారు. గడిచిన సంవత్సరంన్నర కాలంగా రాష్ట్రంలో గ్రామ స్థాయిలో ఎంతో అభివృద్ధి జరుగుతున్నా., కూటమి ఏం చేసిందని జగన్మోహన్ రెడ్డి సిగ్గు లేకుండా ప్రశ్ని స్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూజెళ్లపల్లిలో పింఛన్ల పంపిణీ అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ముందుగా రూ.20 లక్షలతో గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లను ప్రజలకు అంకితం చేశారు. రూ.5 లక్షల సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన బస్ షెల్టర్ ను మంత్రి ప్రారంభించారు. అనంతరం దాతలు ఇచ్చిన 46 సెంట్లను ఎస్సీ కాలనీ స్మశాన వాటికకు అందజేశారు. అదే విధంగా దాతల సహాయంతో రూ.9లక్షలతో నిర్మించిన ఆడిటోరి యాన్ని మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. కొత్తగా నిర్మించిన నూజెళ్లపల్లి తెలుగుదేశంపార్టీ కార్యాల యాన్ని మంత్రి గొట్టిపాటి., పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు అంకితం చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ గతంలో కులమతాల మధ్య అసమానతలు ఉండేవని, వాటిని పోగొట్టడానికి డా.బీఆర్ అంబేద్కర్ ఏ విధంగా కృషి చేశారో. పీ4 కార్యక్రమం ద్వారా సీఎం చంద్రబాబు అదే విధంగా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అన్నీ ప్రభుత్వం మీద ఆధారపడకుండా.. ఆర్థికంగా బలంగా ఉన్న వారు ఆసరా ఇచ్చి సేవ చేస్తే... రాష్ట్రంలో గ్రామాలన్నీ బాగుపడి అభివృద్ధి చెందుతాయని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. అద్దంకి పరిధిలో ఇప్పటికి 20కిపైగా కమ్యూనిటీ హాళ్లు సీఎస్ఆర్ నిధులతో నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. పీ4 కార్యక్రమంలో అవకాశం ఉన్న మరింత మంది భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. మండల ప్రత్యేక అధికారి ఎం అనంతరాజు, తహసిల్దార్ సింగారావు, ఎంపీడీవో స్వరూపరాణి, ఈఓఆర్ డి సుమంత్, ఎంఈఓలు నాగభూషణం, వీరాంజనేయులు, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు రావూరి రమేష్, కుక్కపల్లి ఏడు కొండలు, గొట్టిపాటి కాజాస్వామి, మద్దినేని కృష్ణ చైతన్య, మద్దినేని నాగేంద్రప్రసాద్, పెంట్యాల సదాశి వరావు, చింతల సహదేవుడు, వైస్ ఎంపీపీ యర్రం శ్రీనివాసరెడ్డి, కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, బాచిన చౌదరిబాబు, వై.శ్రీనివాసరావు, వై.కృష్ణ మోహన్, జిచిన్నఆదిరెడ్డి, పలపర్ల సుబ్బారావు, అమర్తపూడి చిన్న పలుగ్రామాల నాయకులు పాల్గొన్నారు.



## ద్రోణాదులలో పింఛన్ల పంపిణీ

మార్టూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉద్యోగుల జీతాల కంటే ముందుగా కూటమి ప్రభుత్వం పేదలకు పింఛన్ లను అందజేస్తుందని, ఇది మంచి ప్రభుత్వం అని ద్రోణాదుల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెంటేల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్చూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు ద్రోణాదుల గ్రామంలో పెన్షన్ పంపిణీ చేశారు. ఇది కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేయడం ఒక కూటమి ప్రభుత్వానికే సాధ్యం అని తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త తాళ్లూరి రామాంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ద్రోణాదుల గ్రామ అధ్యక్షులు పెంటేల శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త తాళ్ళూరి రామాంజనేయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం



పంగులూరు, మేజర్‌న్యూస్: దేశంలోనే అత్యధికంగా పెన్షన్ లను అందజేస్తూ కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉందని అద్దంకి నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు గరిమిడి జగన్ మోహన్ రావు అన్నారు. మండలంలోని ముప్పవరంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్ర రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు బుధవారం గ్రామంలో 648 పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందఠరేగా జగన్మోహన్రావు మాట్లాడుతూ ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేయడం ఒక కూటమి ప్రభుత్వానికే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షులు వేల్పుల మరియదాసు, మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల నాగేశ్వరరావు, వెలోరే అసిస్టెంట్ రమ్య పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో మార్కాపురం జిల్లా ఆవిర్భావం

సూర్యప్రతినిధి, మార్కాపురం:పండుగ వాతావరణంలో మార్కాపురం జిల్లా ఆవిరావేం పట్టణ శివారులోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో కలెక్టర్ కార్యాలయం ప్రారంభం. ఈ కార్యక్రమానికి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, ఇన్చార్జి కలెక్టర్ పి.రాజాబాబు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుమల అశోక్ రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేపట్టారు. అధికారులు, ప్రజలు బాణసంచా, డప్పు వాయి ద్యాలతో ఘన స్వాగతం పలికారు మార్కాపురం జిల్లా ఏర్పాట్ల పట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చినట్లు మంత్రి డోల బాలవీరాంజనేయస్వామి వెల్లడించారు.

## 4న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకొని ఈ నెల 4వ తేదీ చీమకుర్తి పట్టణంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని, మొదటి బహుమతి లక్ష రూపాయలు, రెండవ బహుమతి 50వేల రూపాయలు, మూడవ బహుమతి 25వేల రూపాయలు మరియు మేన్ ఆఫ్ ది సిరీస్, బెస్ట్ బ్యాట్స్ మెన్, బెస్ట్ బహుమతులు ఇవ్వడం జరుగుతుందని, ఎంట్రీ ఫీజు 2000 రూపాయలు, ఆసక్తి గలవారు 2వ తేదీ సాయంత్రం లోపు ఎంట్రీలు తీసుకోవడం జరుగుతుందని, వివరాల కొరకు సెల్ నెంబర్లు వై.సురేష్ 9704112567, జి.తిరుమల 8884344595, పి.శ్రీను 9502988777, జి.సుమంత్. 9603172235 ను సంప్రదించవచ్చు.

## సంక్షేమానికి అద్యుడు చంద్రబాబు

### పాపిరెడ్డి పాలెంలో పింఛన్ పంపిణీ చేసిన గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సంక్షేమానికి ఆద్యుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ప్రజలకు ఇచ్చిన మాట తూచా తప్పకుండా హామీల హామీలను అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వాన్ని దక్కుతుందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు మండలంలోని పాపిరెడ్డిపాలెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను డాక్టర్ లక్ష్మి బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ పేదల పెన్షన్‌ను వెయ్యి పెంచడానికి వైసిపి ప్రభు త్వానికి ఐదేళ్ల సమయం పట్టిందని చంద్రబాబు అధికారంలో రాగానే ఒక సంతకంతో వెయ్యి రూపాయలు పెంచారని ఆమె అన్నారు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చంద్రబాబు ఆ హార్నిశలు కృషి చేస్తున్నారని డాక్టర్ లక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీహర్షిణిలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రీహర్షిణి విద్యా సంస్థలు వారి జూనియర్ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో బుధవారం 2026 సం నికి స్వాగత వేడుకలు, ఇంటర్ విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో విద్యార్థిని విద్యార్థులు తమ ఆట పాటలతో ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడారు.

## కోలాహలంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



సిఎస్‌పురం,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతినెలా పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీని ఒకరోజు ముందుగా బుధవారం మండలంలో కోలాహలంగా లబ్ధిదారులకు పింఛను నగదు ప్రజాప్రతినిధులు నాయకులు సచివాలయ సిబ్బంది అందజేశారు. ఈసందర్భంగా మండ లంలోని ఏ.కొత్తపల్లిలో సర్పంచ్ ముప్పాళ్ల శ్యామల, అంబవరంలో సర్పంచ్ కొండూరు కొండయ్య, భైరవకోన మాజీచైర్మన్ గుంటిమ డుగు వెంకటరామరాజు, రేగులచెలకలో సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య, చెర్లోపల్లెలో సర్పంచ్ కామనబోయిన రమ ణమ్మ వెంకటస్వామి,సిఎస్ పురంలో సర్పంచ్ శ్రీరాంపద్మావతి,వెంగనగుంటలో సర్పంచ్ మద్దిశెట్టి శైలజ నరసింహా ఆధ్వర్యంలో అదేవిధంగా ఇతర గ్రామాల్లో ఆయా గ్రామాల టిడిపి కూటమి నాయకులు పాల్గొని లబ్ధి దారులకు పింఛన్లు అందజేశారు. ప్రజాప్రతి నిధులు, పలువురు నాయకులు, సచివాల యం సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల పాఠశాలలో న్యూ ఇయర్ వేడుకలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్:

పట్టణంలోని ఎంఈఓ ఆఫీస్ ప్రక్కన గల జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో శ్రీ ఆభయ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ మద్దాళి మాధవరావు తనయుడు మద్దాళి పవన్ కుమార్ జ్ఞాపకా ర్థం డాక్టర్. మద్దాళి మాధవ రావు నూతన సంవత్సర వేడుకలు కార్యక్ర మంను ఘనంగా నిర్వహించారు. మద్దాళి మాధవరావు చేతుల మీదుగా నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమం తో పాటుగా ఆర్టీసీ బస్టాండ్ పక్కన గల ఎస్కెఆర్ బదిరిల పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు, మాధవి హాస్పటల్ నందు రోగులకు మొత్తం 300 మందికి పైగా పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో .కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, రెడ్ డ్రాప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇస్తర్ల శంకర్ బహుజన్, దళిత సేవాఫౌండేషన్ వ్యవస్థాపకులు చింతలపాలెం యలమంద బాబు, పాఠశాల హెడ్మాస్టర్, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.